# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 290, | పేజీలు -12 | మంగళవారం - 26 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## అమెరికా అధిక సుంకాలపై స్పందించిన ఆర్బీఐ గవర్నర్



భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై ఆర్బీఐ గవర్నర్ ఆశాభావం

అమెరికా సుంకాల ప్రభావం స్వల్పమేనని వెల్లడి

11 నెలల దిగుమతులకు సరిపడా విదేశీ నిల్వలు

## మంత్రులను తొలగించే బిల్లును మోదీ తనకు కూడా వర్తింపజేసుకున్నారు: అమిత్ షా

ప్రధాని, సీఎంలు 30 రోజులు జైల్లో ఉంటే పదవి కోల్పోతారని వెల్లడి



ఈ నిబంధన మోదీకి కూడా వర్తిస్తుందని స్పష్టీకరణ

జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం ప్రజాస్వామ్యానికి అవమానమన్న హోంమంత్రి

## స్వదేశీ ఉద్యమానికి యువతే నాయకత్వం వహించాలి: ప్రధాని మోదీ పిలుపు

అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ బాలికల హాస్టల్‌కు వీడియో సందేశం ద్వారా శంకుస్థాపన



స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు, యువతకు ప్రధాని మోదీ పిలుపు

'ఇక్కడ స్వదేశీ వస్తువులే అమ్ముతాం' అని బోర్డులు పెట్టాలని దుకాణదారులకు సూచన

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం... రేపు బీహార్ కు!

ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై న్యాయసలహా తీసుకోనున్న నేతలు

ఈనెల 27న బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొననున్న సీఎం, మంత్రులు



హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా.. 2లో

## నేను ఓయూకు ఎందుకు రావొద్దు.. ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి

### ఉస్మానియా లేకపోతే తెలంగాణ లేదు

- ★ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారు
- ★ ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది
- ★ తెలంగాణలో ఏనుగులు లేవు.. మృగాలు లేవు
- ★ ప్రొఫెసర్ కోదండరాం 15 రోజుల్లో చట్ట సభకు పంపుతా. ఎవరు అడ్డం వస్తారో చూస్తా.



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉస్మానియా లేకపోతే తెలంగాణ లేదన్నారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించిందని గుర్తు చేసుకున్నారు.

తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే తో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది. ఉస్మానియా నుంచే పీవీ ధిక్కార స్వరాన్ని వినిపించారు. ఓ జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఈ ఉస్మానియా వర్సిటీ. మన యూనివర్సిటీలకు మన తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టుకున్నాం. సామాజిక న్యాయంతో వీసీలను నియమించాం.

కుట్ర పూరితంగా ఓయూను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు అంటూ ఆరోపించారు. తాను మళ్లీ ఓయూకు వస్తానని.. విద్యార్థులతో మాట్లాడతానని చెప్పుకొచ్చారు.

ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ భవనాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అలాగే, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, మిగతా.. 2లో





## దేశంలో అత్యంత సంపన్న జిల్లాగా రంగారెడ్డి హైదరాబాద్

- నంబర్ 1 స్థానంలో రంగారెడ్డి జిల్లా
- రెండో స్థానంలో గురుగ్రామ్
- మూడో స్థానంలో బెంగళూరు అర్బన్
- నాలుగో స్థానంలో నోయిడా
- ఐదో స్థానంలో సోలన్

ఆరవ స్థానంలో గోవా

## తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్



తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీకి ప్రకటన



## 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ.. సీఎం రేవంత్ సంచలన ప్రకటన

- ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసింది
- బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారు
- ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడగొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారు
- ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం



## చిరంజీవి ఉదారత.. ఏపీ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

- సీఎం చంద్రబాబును నేరుగా కలిసి చెక్కు అందజేత
- రాష్ట్ర ప్రజల సంక్షేమం, విపత్తుల కోసమే ఈ సాయం అని వెల్లడి
- చిరంజీవి సామాజిక బాధ్యతను ప్రశంసించిన ముఖ్యమంత్రి
- సోషల్ మీడియాలో చిరంజీవిపై ప్రశంసల వెల్లువ

## తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం

'తల్లికి వందనం' పథకానికి నిధులు విడుదల

మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత

త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ

వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న మిగతా.. 2లో

## జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని ఆరోపణలు.. అమిత్ షా ఏమన్నారంటే?

అనారోగ్యం కారణంగా ధన్ ఖడ్ రాజీనామా



ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేసిన కేంద్ర హోంమంత్రి

సభలో ప్రధానికి, మంత్రులకు అందరికీ ఆయన ధన్యవాదాలు చెప్పారన్న షా

## ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు



- ★ గురుకుల విద్యార్థులను అభినందించిన సీఎం చంద్రబాబు
- ★ ఐఐటీ, నిట్, నీట్ లలో విజేతలుగా నిలిచిన 55 మంది విద్యార్థులు
- ★ సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు
- ★ ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు
- ★ పేదరికం నుంచి వచ్చి ప్రతిభ చూపారంటూ సీఎం ప్రశంస



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

## ఆనంద్ మహీంద్రా పోస్టుపై స్పందించిన సీఎం చంద్రబాబు .. అతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం



ఏపీలో బీచ్‌లపై ప్రముఖ ఆంగ్లపత్రికలో కథనం

ఆ కథనాన్ని ఎక్స్ లో పోస్టు చేసిన ఆనంద్ మహీంద్రా

దిండి లాంటి ఎన్నో అందమైన ప్రదేశాలు రాష్ట్రంలో ఉన్నాయన్న సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. మిగతా.. 2లో

## జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని ఆరోపణలు.. అమిత్ షా ఏమన్నారంటే?

ఢిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. ధన్ ఖడ్ తో బలవంతంగా రాజీనామా చేయించారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష నాయకులు మరో సంచలన ఆరోపణ చేశారు. ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశారని, అందుకే ఆయన బయట కనిపించడంలేదని ఆరోపించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత ఇప్పటి వరకూ ధన్ ఖడ్ బయట ఎక్కడా కనిపించలేదని గుర్తుచేశారు. తాజాగా ఈ ఆరోపణలపై అమిత్ షా స్పందించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాకు సంబంధించి ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అనారోగ్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్ ఖడ్ తన రాజీనామా లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని షా తెలిపారు. రాజ్యసభలో ధన్ ఖడ్ రాజీనామా విషయం వెల్లడించి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఇతర మంత్రులు, సభ్యులు, అధికారులు, సహాయక సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారని అమిత్ షా గుర్తుచేశారు. ధన్ ఖడ్ హౌస్ అరెస్ట్ అంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించాల్సిన అవసరమే లేదని షా కొట్టిపారేశారు.

## తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 1623 పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నియామక ప్రకటన జారీ చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అర్హత కలిగిన వైద్యులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. వచ్చే నెల 8 న ప్రారంభం కానున్న దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 22వ తేదీన ముగుస్తుందని తెలిపింది. జోన్ ల వారీగా భర్తీ చేపట్టనున్న ఈ పోస్టులలో మల్టీజోన్ 1లో 858, మల్టీజోన్ 2లో 765 ఖాళీలు వున్నాయి. కాంట్రాక్ట్ విధానంలో ఇప్పటికే పనిచేస్తున్న వైద్యులకు పోస్టుల భర్తీలో 20 పాయింట్లు కేటాయిస్తామని అధికారులు వివరించారు. కాగా, విభాగాల వారీగా పోస్టులు, ఇతర అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్ చూడాలని పేర్కొన్నారు.

## చిరంజీవి ఉదారత.. ఏపీ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

అమరావతి: మెగాస్టార్ చిరంజీవి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తన మద్దతు తెలుపుతూ, సీఎం సహాయ నిధికి కోటి రూపాయల భారీ విరాళాన్ని అందించారు. సీఎం చంద్రబాబును స్వయంగా కలిసి, ఈ విరాళానికి సంబంధించిన చెక్కును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రకృతి విపత్తులు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు ఈ నిధి ఉపయోగపడుతుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. చిరంజీవి అందించిన సాయం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. "చిరంజీవి ఎప్పుడూ సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇస్తారు. ప్రజల కోసం, సేవా కార్యక్రమాల కోసం ఆయన చేసే కృషి ప్రశంసనీయం" అని చంద్రబాబు అన్నారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మెగాస్టార్ సేవాగుణాన్ని అభినందిస్తూ ఆయన అభిమానులు "చిరు రియల్ హీరో" అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటికే చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవలతో ఎందరికో అండగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ విరాళం ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆనంద్ మహీంద్రా పోస్టుపై స్పందించిన సీఎం చంద్రబాబు .. అతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఏపీలోని బీచ్‌ల గురించి ఓ ప్రముఖ ఆంగ్లపత్రికలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఆనంద్ మహీంద్రా చేసిన సోషల్ మీడియా పోస్టుకు స్పందనగా సీఎం చంద్రబాబు 'ఎక్స్' (పూర్వపు ట్విట్టర్) వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. "దిండి లాంటి ఎన్నో అందమైన ప్రదేశాలు మా రాష్ట్రంలో ఉన్నాయి. పర్యాటకం సంస్కృతుల్ని అనుసంధానిస్తుంది, ఉపాధిని సృష్టిస్తుంది, అభివృద్ధికి బాటలు వేస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆధ్యాత్మిక వారసత్వ ప్రదేశాలు, ప్రకృతి సౌందర్యం, సముద్రతీర ప్రాంతాలను అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆతిథ్య రంగ ప్రముఖులను కూడా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాంకేతికత, పర్యాటకం, ఆతిథ్య రంగాల్లో ప్రైవేట్ భాగస్వామ్యాలను ఆకర్షించాలన్న దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోంది.

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం...

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి పయనమయ్యారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో వారు చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు రాష్ట్రపతి వద్ద, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంపై న్యాయసలహా తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పర్యటన ముగిసిన తర్వాత వీరు ఎల్లుండి (ఆగస్టు 27) బీహార్ వెళ్లనున్నారు. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న ఎన్నికల పాదయాత్రలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు తెలంగాణ మంత్రులు కూడా ఈ యాత్రకు హాజరుకానున్నారు.

## తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూపొందించారు. పేదరికం కారణంగా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల్లో ఇదొక ముఖ్యమైన భాగమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజాగా విడుదలైన ఈ నిధులతో, పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటమే కాకుండా, వారి కుటుంబాలకు కూడా కొంతమేర ఆర్థిక ఊరట కల్పిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం



ఢిల్లీ: భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) నేడు, ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అమెరికా అధిక సుంకాలపై స్పందించిన ఆర్బీఐ గవర్నర్

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సానుకూలంగా ముగుస్తాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా ధీమా వ్యక్తం చేశారు. అమెరికా విధిస్తున్న భారీ సుంకాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై స్వల్పంగానే ఉంటుందని ఆయన అంచనా వేశారు. సోమవారం ముంబైలో జరిగిన వార్షిక బ్యాంకింగ్ సదస్సు కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాలపై చర్చలు ఫలవంతమవుతాయని, వాటి ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని మేము ఆశిస్తున్నాం" అని మల్హోత్రా తెలిపారు. ఆగస్టు 25న జరగాల్సిన ఆరో విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు వాయిదా పడిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశం వద్ద విదేశీ మారక నిల్వలు బలంగా ఉన్నాయని, ఎలాంటి అంతర్జాతీయ ఒడిదొడుకులనైనా తట్టుకునే స్థితిలో ఉన్నామని మల్హోత్రా స్పష్టం చేశారు. "మన వద్ద 695 బిలియన్ డాలర్ల ఫారెక్స్ నిల్వలు ఉన్నాయి. ఇవి 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. స్వాతంత్ర్య సమరయోధులు మనకు 'స్వతంత్ర భారత్' ఇస్తే, మనం ఇప్పుడు 'సమృద్ధ భారత్' కోసం పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నవాటిని అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రెడిట్‌ను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామని అన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంకులు ఒక తాటిపైకి వచ్చి పని చేయాలని అన్నారు. అప్పుడు దేశాభివృద్ధి ముందుకు వెళుతుందని అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధి లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుందని అన్నారు.

## మంత్రులను తొలగించే బిల్లును మోదీ తనకు కూడా వర్తింపజేసుకున్నారు: అమిత్ షా

ఢిల్లీ: జైలుకు వెళ్లిన మంత్రుల పదవుల తొలగింపునకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై వస్తున్న విమర్శలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గట్టిగా తిప్పికొట్టారు. ఈ బిల్లు ప్రకారం, ప్రధాని నరేంద్ర మోదీ జైలుకు వెళ్లినా తన పదవిని కోల్పోవాల్సి ఉంటుందని, ఆయన తనకు తాను ఈ నిబంధనను వర్తింపజేసుకున్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పస లేదని ఆయన కొట్టిపారేశారు. గతవారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో ఒకటైన రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025 ప్రకారం.. కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులో ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టయి 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే, 31వ రోజున వారు ఆటోమేటిక్‌గా తమ పదవులను కోల్పోతారు. అయితే, ఇది బీజేపీయేతర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడిన అమిత్ షా, ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. "ఒక ముఖ్యమంత్రి గానీ, ప్రధాని గానీ జైలు నుంచి దేశాన్ని పాలించడం సాధ్యమేనా? ఇది మన ప్రజాస్వామ్య గౌరవానికి తగినదేనా? జైలునే సీఎం హౌస్, పీఎం హౌస్‌గా మార్చేసి.. అక్కడి నుంచే డీజీపీ, చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలిస్తారా? ఒక వ్యక్తి లేకపోతే దేశ పాలన ఆగిపోతుందన్న వాదనను నా పార్టీ, నేను పూర్తిగా తిరస్కరిస్తున్నాం" అని ఆయన అన్నారు. గతంలో ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకోవడానికి 39వ రాజ్యాంగ సవరణ తెచ్చారని, కానీ ప్రధాని మోదీ మాత్రం తనకు కూడా వర్తించేలా చట్టం తీసుకొచ్చారని అమిత్ షా గుర్తుచేశారు. ఈ బిల్లు వల్ల పార్లమెంటులో గానీ, అసెంబ్లీలో గానీ ఎవరి మెజారిటీకి నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. "ఒక సభ్యుడు జైలుకు వెళ్తే, పార్టీకి చెందిన మరో సభ్యుడు ప్రభుత్వాన్ని నడుపుతారు. బెయిల్ వచ్చాక మళ్లీ ప్రమాణ స్వీకారం చేయొచ్చు. దీనికి అభ్యంతరం ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనీయకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడం సరికాదని, దీనిపై ఉభయ సభల సంయుక్త కమిటీలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## స్వదేశీ ఉద్యమానికి యువతే నాయకత్వం వహించాలి: ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీ: దేశ స్వావలంబనకు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడమే కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇది వందేళ్ల నాటి పాత నినాదం కాదని, దేశ భవిష్యత్తును బలోపేతం చేసే ఆధునిక ప్రచారమని ఆయన స్పష్టం చేశారు. ఈ నూతన స్వదేశీ ఉద్యమానికి సమాజం, ముఖ్యంగా యువత నాయకత్వం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ ఫేజ్-2 కన్యా ఛాత్రాలయ (బాలికల వసతి గృహం) శంకుస్థాపన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివారం ఆయన వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రతి దుకాణదారుడు తమ వద్ద "కేవలం స్వదేశీ ఉత్పత్తులు మాత్రమే అమ్ముతాం" అనే బోర్డును ప్రదర్శించాలని సూచించారు. కుటుంబాలు కూడా దేశీయంగా తయారైన వస్తువులనే కొనుగోలు చేయాలని కోరారు. మంచి ఉద్దేశంతో పవిత్రమైన లక్ష్యంతో సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తే దైవబలం కూడా తోడవుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని నొక్కిచెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న ఈ హాస్టల్‌లో 3,000 మంది బాలికలకు వసతి కల్పించనున్నామని, ఇది వారిని ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా చేస్తుందని తెలిపారు. వడోదర, సూరత్, రాజ్‌కోట్, మెహసానా వంటి నగరాల్లోనూ ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు బాలికా విద్య కోసం ప్రారంభించిన 'కన్యా శిక్షా రథ యాత్ర' వంటి కార్యక్రమాలు ఇప్పుడు 'బేటీ బచావో, బేటీ పఢావో' రూపంలో దేశవ్యాప్త ఉద్యమంగా మారాయని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించేందుకు 'లఖ్‌పతి దీదీలు', 'డ్రోన్ దీదీ', 'బ్యాంక్ సఖి' వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని మోదీ తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా భారత నైపుణ్య మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని అన్నారు. సౌరశక్తి, రక్షణ, డ్రోన్ పరిశ్రమలతో పాటు స్టార్టప్‌ల రంగంలో దేశం రికార్డు స్థాయిలో పురోగమిస్తోందని చెప్పారు. ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతోనే ఈ నెలలో రూ.1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## నేను ఓయూకు ఎందుకు రావొద్దు.. ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి



అలాగే, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం, ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది. ఉస్మానియా నుంచే పీవీ ధిక్కార స్వరాన్ని వినిపించారు. ఓ జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఈ ఉస్మానియా వర్సిటీ. మన యూనివర్సిటీలకు మన తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టుకున్నాం. సామాజిక న్యాయంతో వీసీలను నియమించాం.

మీటింగ్ పెట్టండి..

డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి. నేను కూడా వస్తాను. విద్యార్థుల సమస్యలు తీర్చాలని అనుకుంటున్న నేను ఓయూకు ఎందుకు రావద్దు. మీ సమస్యలు ఏమున్నా చెప్పండి.. ఏమేం కావాలో చెప్పండి. మీ సమస్యలు తీరుస్తాను. మరోసారి ఓయూకు వస్తాను.. ఒక్క పోలీసును పెట్టకండి. అప్పటికప్పుడు మీకు జీవోలు ఇస్తాను. ఆరోజు ఒక్క పోలీసు కూడా క్యాంపస్‌లో ఉండడు. అప్పుడు విద్యార్థులు నిరసనలు తెలిపినా నేను ఏమీ అనను. విద్యార్థులు అడిగే ప్రతీ ప్రశ్నకు సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకు ఉంది. కొంత మంది రాజకీయ నాయకులకు అధికారం పోయిన కడుపు మంట ఉంటది. మీరు ఆశీర్వదిస్తేనే తెలంగాణకు ముఖ్యమంత్రిని అయ్యాను అని చెప్పుకొచ్చారు.

చట్ట సభలకు కోదండరాం..

తెలంగాణలో ఏనుగులు లేవు.. మృగాలు లేవు. ప్రొఫెసర్ కోదండరాంను 15 రోజుల్లో చట్ట సభకు పంపుతా. ఎవరు అడ్డం వస్తారో చూస్తా. ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే వచ్చిన తప్పేంటి?. మీ ?కుటుంబానికే అన్ని పదవులు ఉండలా? అని ప్రశ్నించారు.

విద్యార్థులదే కీలక పాత్ర..

తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి అమరుడై చైతన్యం అందించాడు. యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించారు. చైతన్యం అందించిన ఓయూను కాలగర్భంలో కలపాలని చూశారు. తెలంగాణ ఉద్యమానికి అండగా నిలబడిన ఉస్మానియా కళా విహీనంగా మారిన పరిస్థితి ఏర్పడింది. కుట్ర పూరితంగా ఓయూను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. నేను వచ్చాక ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాను. యువ నాయకత్వం ఈ దేశానికి అవసరం. యువతే దేశానికి అతి పెద్ద సంపద. మనలో అసహనం పెరిగిపోయింది.. అశాంతి ఎక్కువైంది. చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ యువతను పట్టి పీడిస్తున్నాయి. పేదలకు పంచేందుకు భూములు లేవు.. పేదల తలరాతను మార్చేది విద్య ఒక్కటే. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చ జరగాలి అని వ్యాఖ్యలు చేశారు.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

శ్రీశైలం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా చేరుకుంది. గత కొన్ని రోజులుగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వస్తోంది. ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 215 టీఎంసీలు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి కూడా నీరు శ్రీశైలానికి చేరుకుంటోంది. తుంగభద్ర డ్యాం నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే, రాబోయే రోజుల్లో జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయొచ్చు. ఇది రైతులకు, తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా చేరుకుంది. గత కొన్ని రోజులుగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వస్తోంది. ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 215 టీఎంసీలు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి కూడా నీరు శ్రీశైలానికి చేరుకుంటోంది. తుంగభద్ర డ్యాం నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే, రాబోయే రోజుల్లో జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయొచ్చు. ఇది రైతులకు, తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

## 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ.. సీఎం రేవంత్ సంచలన ప్రకటన

హైదరాబాద్: ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థినేనని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన పలు భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## దేశంలో అత్యంత సంపన్న జిల్లాగా రంగారెడ్డి హైదరాబాద్



హైదరాబాద్: భారతదేశం మరికొద్ది కాలంలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ వేగవంతమైన ప్రగతి వెనుక ప్రధాన కారణం, దేశంలోని కొన్ని జిల్లాలు ఆర్థిక వృద్ధికి కేంద్రములుగా మారడమేనని తాజా ఆర్థిక సర్వే 2024-25 వెల్లడించింది. ఈ నివేదికలో అత్యధిక తలసరి జిడిపి కలిగిన టాప్ 10 జిల్లాలను ప్రకటించారు.

నంబర్ 1 స్థానంలో రంగారెడ్డి జిల్లా

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా దేశంలో అత్యంత ధనిక జిల్లాగా నిలిచింది. ఇక్కడ తలసరి జిడిపి రూ. 11.46 లక్షలు. హైదరాబాద్ ఐటీ కారిడార్, ఔషధ పరిశ్రమలు, రియల్ ఎస్టేట్(%=ఋశ్రీ వర్ఫ్‌వ%) అభివృద్ధి రంగారెడ్డిని ఆర్థిక శక్తిగా మలిచాయి. అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించే జిల్లాగా ఇది అవతరించింది.

రెండో స్థానంలో గురుగ్రామ్

హర్యానాలోని గురుగ్రామ్ రూ. 9.05 లక్షల తలసరి జిడిపితో రెండో స్థానంలో నిలిచింది. ఒకప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఈ జిల్లా ఐటీ సేవలు, బహుళజాతి సంస్థలు, స్టార్టప్‌లకు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది.

మూడో స్థానంలో బెంగళూరు అర్బన్

కర్ణాటకలోని బెంగళూరు రూ. 8.93 లక్షల తలసరి జిడిపితో మూడో స్థానంలో నిలిచింది. 'భారత సిలికాన్ వ్యాలీ'గా పేరుగాంచిన ఈ నగరం ఐటీ ఎగుమతులు, టెక్ స్టార్టప్‌లు, ప్రతిభావంతులైన శ్రామిక శక్తితో అభివృద్ధి చెందుతోంది.

నాలుగో స్థానంలో నోయిడా

ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా) రూ. 8.48 లక్షల తలసరి జిడిపితో నాలుగో స్థానంలో ఉంది. ఇది తయారీ, రియల్ ఎస్టేట్, ఐటీ రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.

ఐదో స్థానంలో సోలన్

హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్ జిల్లా రూ. 8.10 లక్షల తలసరి జిడిపితో ఐదో స్థానాన్ని పొందింది. ఫార్మాస్యూటికల్, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు ఈ జిల్లాకు ఆర్థిక బలం చేకూరుస్తున్నాయి.

ఆరవ స్థానంలో గోవా

ఉత్తర మరియు దక్షిణ గోవా జిల్లాలు రూ. 7.63 లక్షల తలసరి జిడిపితో కలిసి ఆరవ స్థానంలో నిలిచాయి. పర్యాటకం, హెూటల్ రంగం గోవా ఆర్థిక వ్యవస్థకు కీలకం.

ఏడో స్థానంలో సిక్కిం

గ్యాంగ్‌టాక్, నామ్చి, మంగన్, గ్యాల్షింగ్ జిల్లాలు రూ. 7.46 లక్షల తలసరి జిడిపితో ఏడో స్థానాన్ని దక్కించుకున్నాయి. పర్యావరణ సంపద, స్థిరమైన పర్యాటకం ఈ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి.

ఎనిమిదో స్థానంలో దక్షిణ కన్నడ

కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా రూ. 6.69 లక్షల తలసరి జిడిపితో ఎనిమిదో స్థానంలో ఉంది. విద్య, సేవల రంగం, పోర్ట్ ఆధారిత వాణిజ్యం దీని ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారణాలు.

తొమ్మిదో స్థానంలో ముంబై

భారత ఆర్థిక రాజధాని ముంబై రూ. 6.57 లక్షల తలసరి జిడిపితో తొమ్మిదో స్థానంలో ఉంది. స్టాక్ మార్కెట్, కార్పొరేట్ ఆఫీసులు, బ్యాంకింగ్ సేవలు దీని ప్రధాన బలాలు.

పదో స్థానంలో అహ్మదాబాద్

గుజరాత్‌లోని అహ్మదాబాద్ జిల్లా రూ. 6.54 లక్షల తలసరి జిడిపితో పదో స్థానాన్నిదక్కించుకుంది. వస్త్రాలు, రసాయనాలు, ఆధునిక పరిశ్రమలు దీని అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

భారతదేశంలో అత్యధిక తలసరి జిడిపి కలిగిన జిల్లా ఏది?

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రూ. 11.46 లక్షల తలసరి జిడిపితో అగ్రస్థానంలో ఉంది.

గురుగ్రామ్ ఏ స్థానంలో నిలిచింది?

గురుగ్రామ్ రూ. 9.05 లక్షల తలసరి జిడిపితో రెండో స్థానంలో నిలిచింది.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీ పీ మండల్ 107 వ జయంతి.

బీసీలకు చట్టసభలతో పాటు విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాలలో

42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.

బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా కమిటీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ )బీపీ మండల్ 107వ జయంతి సందర్భంగా సోమవారం నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కేంద్రంలో బీపీ మండల్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా బీ సీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీ సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీపీ మండల్ 40 సూత్రాలు ప్రవేశపెట్టి నాడు అన్నారు.1990లో ఆనాడు ప్రధాని వీపీ సింగ్ 27% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది అన్నారు. అప్పుడున్న రాజకీయ ఒత్తిళ్ల అగ్రవర్ణాలు ఏకమై తన పదవిని కూడా త్యాగం చేసినటువంటి బీ సీ ల అభివృద్ధి కోసం చేసినటువంటి నాయకులు మిగతా 39 సూత్రాలు బీసీలు ఏకమై పోరాటం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. బీసీల దళపతి ,బీ సీ ల ఉద్యమ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న సోమవారం ఇందిరా పార్క్ దగ్గర సత్యాగ్రహ దీక్ష కు నల్గొండ జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెల్లి సంఘీభావం తెలపడం జరుగుతుంది అన్నారు . బీసీలకు చట్టసభల్లో తో ,పాటు 42 శాతం రిజర్వేషన్లు, ఉద్యోగాల్లో, ఆర్థికంగా హార్దిక అభివృద్ధి చెందే అంతవరకు బహుజనులు ఏకమై పోరాటం చేయాలని పిలుపునియ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేణి యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజ్, కర్నాటి మచ్చ గిరి ,కస్తూరి రవీందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల లో భాగంగా, మొదటి రోజు, నల్గొండలో నేత్రదానం అవగాహన కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్ )...కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం "40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల వార్షికోత్సవాలను" పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ %-% ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నల్గొండ క్లాక్ టవర్ సెంటర్ వద్ద నేత్రదాన అవగాహన కేనోపీ ని ఏర్పాటు చేసి, ప్రజలకు నేత్రదానం ప్రాముఖ్యతను తెలియజేశారు. 500కు పైగా ప్రచార పత్రికలను పంపిణీ చేస్తూ, మరణానంతరం నేత్రదానం ద్వారా రెండు కార్నియా అను కంటిపొర లను దానం చేయడం ద్వారా, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన కార్యం చేయవచ్చు అని, చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ లయన్ కె.వి.ప్రసాద్ ప్రారంభించి, ప్రజలు నేత్రదానానికి ముందుకు రావాలని, తన సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 170 మంది కుటుంబ సభ్యుల సహకారంతో వారి ఆత్మీయులు పార్థివ దేహాల నుండి 340 కార్నియా అను కంటి పొరలను సేకరించుట ద్వారా 340 కి పైగా కార్నియల్ అంధులకు కంటిచూపును అందించగలిగాము అని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయాలని, ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.స్వర్గస్తులైన వారి ఇంటి వద్దకే వచ్చి నేత్రదానాన్ని సేకరిస్తామని, నేత్రదానం అంటే నల్లటి కనుగుడ్డు పై ఉండే అతి పలుచని పొరను దానం చేయటం మాత్రమే అని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. తమ 24×7 హెల్ప్‌లైన్ నంబర్లు: చంద్రశేఖర్ చిరునోముల 9948143299, కోట సరిత 9640807775 లను సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు

## నల్లగొండ ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి లో కొత్త లాప్రోస్కోపీ యూనిట్ ప్రారంభం





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపీ యూనిట్ ను , పద్మ విభూషణ్ డా. నాగేశ్వర్ రెడ్డి, డా. జివి రావుతో కలిసి రాష్ట్ర రహదారులు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, అధునాతన వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి రావడమే లక్ష్యమని అందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఈ సదుపాయంను కల్పించడం జరిగింది అని అన్నారు

## పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో అనునిత్యం నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రతా, సంక్షేమానికి ప్రాధ్యాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీ సమావేశం జరిగింది. పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల ద్వారా పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, ప్రయోజనాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, 1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రజిత కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందని అన్నారు. జిల్లాలోని నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, 545 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి, వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని అన్నారు. కాగా, సఫాయి కర్మచారీలు, పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు అర్హులైన వారి పిల్లలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ అమలయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికులు మరణిస్తే



బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందేలా చొరవ చూపాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని, బీమా సౌకర్యం, పీ.ఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు. సఫాయి కర్మచారీలు అందరూ ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రవిబాబు, సీ.పీ.ఓ రతన్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నడ్డివారిగూడెం నుండి డీవీకే రోడ్డు వరకు డబుల్ సిసి రోడ్ నిర్మాణం చేయాలి

రోడ్డు భవనాల శాఖ

మంత్రి ఇలాకా లో రోడ్ల కోసం పాదయాత్ర

ఎమ్మెల్యేగా రోడ్డు భవనాల శాఖ మంత్రిగా 20 నెలలు గా పని చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా కేంద్ర పట్టణంలో ఉన్న తొమ్మిదో వార్డు నడ్డివారు గూడానికి రోడ్డు లేక అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాక ప్రాణాలు పోతున్నప్పటికీ రోడ్డు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).నల్గొండ పట్టణం 9వ వార్డు పరిధిలోని నడ్డివారిగూడెం కు రోడ్డు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నడ్డివారిగూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్ సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నడ్డివారిగూడెం నుండి మన్నెగూడెం గంద వారి గూడెం అక్కలాయగూడెం దేవరకొండ రోడ్డు ప్రకాశం బజార్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ 20 సంవత్సరాలు నల్గొండ నియోజకవర్గానికి వేయాలని దృష్టి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.నడ్డివారిగూడెంలో పాము తేలు ఇతర ప్రమాదాల్లో వైద్యం అందుబాటులోకి రాక నలుగురు మరణించారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు మాట్లాడుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వేలో భాగంగా అధ్యయనం చేస్తున్న క్రమంలో నల్గొండ పట్టణాన్ని సుందరవదనం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకసారి పట్టణ శివారు ప్రాంతాలు విలీన పంచాయితీలను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు . నలగొండ పట్టణ పరిధిలో తొమ్మిదో వార్డు నడ్డివారిగూడెం దళితవాడగా 40 కుటుంబాలతో ఉన్నది. 79 సంవత్సరాల స్వాతంత్రం కాలంలో జిల్లా కేంద్ర పట్టణ శివారుప్రాంతం అక్కడికి వెళ్లడానికి రోడ్డు లేదు ప్రమాదాలు జరిగితే 108 కూడా రాలేని పరిస్థితిలో ఉన్నది దళితులను ఊరి అవతల వెలివేయబడ్డ వారిలాగా ఉన్నారని అన్నారు. వారికి తక్షణమే దేవరకొండ రోడ్డు నుండి నడ్డివారిగూడెం వరకు డబుల్ సిసి రోడ్డు నిర్మించాలని, ఇంటర్నల్ కరెంట్ లైన్లు త్రిబుల్ పేస్ వేయాలని కోరారు. 2013లో మున్సిపాలిటీలో విలీనం అయిన తర్వాత ఉపాధి హామీ పథకం పోయింది. గతంలో తేలకంటి గూడెం నుండి మిషన్ భగీరథ ద్వారా వస్తున్న మంచినీరు ఆగిపోయింది. 2019లో అమృత స్కీం ద్వారా మంచినీటి పైప్లైన్లు వేసిన నడ్డివారిగూడెం, లాలయ్యగూడెం, గంధంవారి గూడెం వార్డు పరిధిలోని మరికొన్ని ప్రాంతాలలో రక్షిత మంచినీరు రావడం లేదని, సింగిల్ ఫేస్ కరెంటు కావడంతో చిన్నపాటి గాలి దుమారం వచ్చిన కాలనీ అంతా అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. 9వ వార్డు పరిధిలోని వెంకటరమణ కాలనీ,న్యూ వెంకటరమణ కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గుంతలు తొవ్వి పైప్ లైన్లు వేసి పూడ్చి ట్రావెలింగ్ చేయకపోవడంతో చిన్నపాటి వర్షాలకు బురదమయమై ఇండ్ల నుండి బయటకు రాలేని దుస్థితి ఉన్నదని అన్నారు. కొత్తగా పెన్షన్ల కోసం అర్హత కలిగి దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు.ఇండ్ల మీద నుండి విద్యుత్ వైర్లు వెల్లి ప్రమాదాల అంచున ప్రజలు నివసిస్తున్నారని. గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి కోల్పోయి పట్టణాలకు వలస వచ్చి వార్డు పరిధిలోని కొన్ని కాలనీలలో అద్దె ఇంట్లో ఉంటూ ఉంటున్న పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, అక్కలాయిగూడెం శాఖ కార్యదర్శి బచ్చగొని మల్లేష్, బొమ్మ నాగరాజు, మన్నె అశోక్, నడ్డివారిగూడెం గ్రామస్తులు గట్టిగుండ్ల వీరయ్య, దేవేందర్, యాదయ్య ,వెంకన్న, జేరిపోతుల సైదులు, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, గంజి నాగరాజు, సలివోలు సైదాచారి సర్దార్ అలీ, సీత వెంకటయ్య, కోట సైదులు ,సోషల్ మీడియా ఇన్చార్జ్ భీమగాని గణేష్ వీరబాబు బక్కయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ధనవంతులం మాదిరిగానే పేదవారికి అది నా తన వైద్య సౌకర్యాలు కల్పించాలన్నా లక్ష్యం

నల్లగొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నాం.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి తెలిపారు.ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్ ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించగా, రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ పద్మ విభూషణ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అదనాతన వైద్య సదుపాయాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభించడం సంతోషమని అన్నారు. నల్గొండ జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకుగాను గతం నుండి తాను కృషి చేస్తున్నానని, సంవత్సరంలోపే ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాలను సైతం కట్టిస్తున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల చిన్న చిన్న ఆపరేషన్లను ఇక్కడే నిర్వహించే విధంగా, పేదవారికి మేలు చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని, పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఏఐజి ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ శిక్షణ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిజిహెచ్ కు వెళ్లేందుకు గాను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. పద్మ విభూషణ్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక, ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అభినందించారు. దీని ద్వారా పేద ప్రజలు వివిధ రకాల శస్త్ర చికిత్సల కు హైదరాబాదు కు వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు. తన తండ్రి ఆశయం మేరకు పేద ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, వైద్య విద్యార్థులకు శిక్షణ, పరిశోధన వంటి వాటిలో తాను కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే ఏఐజి ఆసుపత్రిని స్థాపించడం జరిగిందని తెలిపారు. జీవితంలో అందరికీ అవకాశాలు వస్తాయని, వాటిని అందిపుచ్చుకున్న వారే ముందుకు వెళ్తారని తెలి తెలిపారు. ఏఐజి అనేది ఆస్పత్రి మాత్రమే కాదని, ఇది పరిశోధనా కేంద్రం అని ,ఇక్కడ ఇంటర్న్షిప్ తో పాటు, వివిధ రకాల పరిశోధనలు చేసే విద్యార్థులు సైతం ఉన్నారని చెప్పారు .కాబోయే డాక్టర్లు ఎంబీబీఎస్ పూర్తి అయిన తర్వాత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కృషి చేయాలని చెప్పారు. ముఖ్యంగా వైద్యులు 3 హెచ్ లు, 3 క్ లు కలిగి ఉండాలని హానెస్టీ, హుమిలిటి , హార్డ్ వర్క్, అలాగే కంపాషన్ , కమ్యూనికేషన్, కమిటీ మెంట్ లు కలిగి ఉండాలని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ వైద్యశాల కళాశాల విద్యార్థులు ఏ ఐ జి ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ చేసేందుకు నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.మరో గ్యాస్ ఎంట్రాలజిస్టు డాక్టర్ జి వి రావు మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల చాలా బాగుందని అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు.దీనివల్ల ఎన్నో సర్జరీలు పెరిగే అవకాశం ఉందని ,అంతేకాక నల్గొండ చుట్టుపక్కల ప్రాంతాల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు . ప్రముఖ సామాజిక కార్యకర్త, చారిటీ నిర్వాహకులు ఎస్పి రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హాఫీజ్ ఖాన్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మట్టి గణపతిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుదాం కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

కొందుర్గ్ కేంద్రంలో జి.ఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కొందుర్గ్ మండల, గ్రామ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొందుర్గ్ మండల కేంద్రంలో జీఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ... మట్టి గణేషుడిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుదాం.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతులను



పూజిద్దాం భావితరాల భవిష్యత్తుకు బాటలు వేద్దాం అన్ని అన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని గణేషుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ షాద్ నగర్ నియోజకవర్గ,కొందుర్గ్ మండల మరియు గ్రామ ప్రజలందరి ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్,గుడిసె సచిన్, పొమల సంజీవ,హేమంత్, బద్రి,నవీన్, మహేశ్, అశోక్, కిట్టు జోష్, సుదర్శన్, ప్రణీత్, లడ్డు, చింటూ, ప్రశాంత్, ఇమ్మనేలు, పండు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.

నల్లగొండ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).బిజెపి నల్గొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల నాయబ్ తహశీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాకిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు , నల్లగొండ మండల ఇన్చార్జి గోలి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బ్రాహ్మణ వెళ్ళేంల నీటి ప్రాజెక్టు ధ్వారా మండలంలోని అన్నేపర్తి, బుద్ధారం,రాములబండ,దోమలపల్లి, కంచనపల్లి గ్రామాలకు సాగు నీరు కొరకు పనులు పూర్తి చేయాలని,గ్రామాల్లో పేదల ఇండ్ల నిర్మాణం కొరకు సామాగ్రి ధరల నియంత్రణ కు తహశీల్దార్ పర్యవేక్షణ చేసి ధరలను నియంత్రించాలని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులను గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని,రైతులకు సరిపడా యూరియాను ఎం.ఆర్.పి.266 రూపాయలకే విక్రయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి మాట్లాడుతూ,నర్సింగ్ భట్ల నుండి నల్లగొండ కు మరియు ముషంపల్లి నుండి నల్లగొండ వరకు నాణ్యమైన బి.టి.రోడ్డును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని,అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం కో.కార్యదర్శి మంగలిపల్లి కిషన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి నల్గొండ మండల ప్రధాన కార్యదర్శిలు బాకీ నరసింహ, సురుకంటి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు బుచ్చాల నాగరాజు గౌడ్, చామకూరి మహేష్ గౌడ్,దొడ శ్రీనివాస్ రెడ్డి,పెరిక నర్సింహా, మండల ఉపాధ్యక్షులు రేగట్టే రూక్న గౌడ్, మండల కార్యదర్శిలు సుంకరబోయిన లింగస్వామి యాదవ్, పగిళ్ల వెంకన్న, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పోతేపాక శంకర్, మండల నాయకులు మేకల అనిల్ కుమార్ యాదవ్, బొప్పని అంబేద్కర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎస్.కె సాదిక్,కొప్పోజు సైదాచారీ,ముప్పిడి వెంకట్ రెడ్డి దుబ్బాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలు తొలగించాలని వినతి



నార్కట్ పల్లి, ఆగస్టు 25 (లోకల్ గైడ్): పట్టణ కేంద్రంలో కూరగాయల అంగడి స్థలం లో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో ఉమేష్ కు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణంలోని కూరగాయలు అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని పలుమార్లు అధికారము కలిసి కోరగా ఇటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్లు మోసివేయాలని కోరిన స్పందన లేదని, చికెన్ సెంటర్ నుంచి వచ్చే దుర్వాసన వలన భక్తులు ఇబ్బందులు పడుతున్న, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, పాల్వాయి భాస్కరరావు, బొక్కంటి గణేష్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఏర్పుల పరమేష్, నాయకులు వడ్డే గోని రామలింగం, మేడ బోయిన శేఖర్, లింగాల నవీన్ పాల్గొన్నారు.

## ఆవిరైపోయిన హామీలు అలసిపోయిన రైతులు నాగేందర్ గౌడ్ బా జా పా జిల్లా ప్రధాన కార్యదర్శి



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :రైతుల సమస్యలపై బిజెపి మండల అధ్యక్షుడు చీల సుదర్శన్ ఆధ్వర్యంలో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని రైతులకు సకాలంలో యూరియాని, డి ఏ పి ని అందించాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. మండల వ్యవసాయ కేంద్రాలలో ఎరువులు గోడౌన్ లో నిండా ఉన్న.. కానీ కృత్రిమ కొరత సృష్టించి అక్రమంగా ఎరువులని పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అయన అన్నారు.రైతులకుసన్న వడ్లకు మద్దతు ధర ను నిర్ణయించి సన్న వడ్ల రైతులకు 500 బోనస్ ఇస్తామని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని. సకాలంలో డబ్బులు వారి ఖాతాలో జమ చేయాలని అయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ చెప్పిన 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అలాగేరైతు భరోసా 15వేల రూపాయలు ఎకరాక కు ఇస్తాం అని చెప్పి 12000/- రూపాయలు ఇచ్చి మోసం చేయడం జరిగిందని అది కూడా అందరికి అందలేదు అని వెంటనే అందరికి అందజేయాలనీ డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇళ్లను కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు వారి అనుచరులకు ఇవ్వడం సరికాదని, నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ అలాగే ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు మొదటి స్లాబ్ పూర్తయిన వారికి వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాల్సిందిగా బిజెపి డిమాండ్ చేస్తుంది.యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వెంటనే విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా ఇవ్వాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో వృద్ధాప్య పింఛన్ 2000 నుండి 4000 రూపాయలను చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే ప్రతి వృద్యాప పింఛన్దారులకు 4000 రూపాయలు ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తుంది..ఈమధ్య కురిసిన భారీ వర్షాలకు మండలంలో అన్ని గ్రామాల రహదారులన్నీ కూడా పూర్తిగా గుంతలమయం కావడం జరిగింది.. కాబట్టి ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీటిపై సమీక్ష చేసి వెంటనే కింద తెలిపిన రహదారులను కొత్తగా రెండు లైన్ల రోడ్లు వేయాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది.అని అన్నారు 1) ఐతోల్ నుంచి నడిగడ్డ వరకు. వయ అంతారం, మేడిపూర్,గుట్టల పల్లి గ్రామాల మీదుగా రోడ్డు వేయాలి2) చల్ల తిరుమలాపురం నుండి ఉయ్యాలవాడ వరకు. ( మధ్యలో బ్రిడ్జ్ )3) తాడూరు నుండి ఎండబెట్ల వరకు రెండు లైన్ల రోడ్డు మంజూరు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుంది వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని లేని పక్షం లో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హేచ్చరించారు ఈ కార్యక్రమం లో %దీజేవీ% జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మేరే ఆంజనేయులు, మహిళ మోర్చ అధ్యక్షురాలు బాలమన, మండల కార్యదర్శి బాలస్వామి, తాడుర్ చందు, బూత్ అధ్యక్షులు కృష్ణ, నాగయ్య, చంద్రయ్య, పరశురాం, గణేష్, ప్రసాద్ చారి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు.జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 ఫిర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## బిజెపి, ఏబీవీపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము

- బిజెపి పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి




వరంగల్ (లోకల్ గైడ్ ) : భారతీయ జనతా పార్టీ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామం నుండి వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించే కాంగ్రెస్ జనహిత యాత్ర ను అడ్డుకుంటారని వర్ధన్నపేట మండలంలోని భారతీయ జనతా పార్టీ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు, కార్యకర్తలను వర్ధన్నపేట పోలీసులు అరెస్టు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అధికార పార్టీ ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులు ప్రభుత్వ వైఫల్యాలకు, ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయడంలో విఫలమైందని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ఆందోళన చెందుతుందని తెలిపారు.




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన మీద పార్టీ హై కమాండ్ కు నమ్మకం లేక ఇన్చార్జి తో పాదయాత్ర చేపిస్తుందని ఎద్దేవా చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, జిల్లా కార్యదర్శి జడ సతీష్, కట్ర్యాల శక్తి కేంద్రం ఇంచార్జ్ నాంపల్లి కుమార్ రాజా, ఏబీవీపీ నాయకులు బెల్లం కార్తీక్, బెల్లం అజయ్ కార్యకర్తలను అరెస్టు చేశారు.

# వ్యవసాయానికి సరిపడ యూరియా అందచేయాలి - బ్లాక్ దందాను అరికట్టాలి

### జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన, జాయింట్ కలెక్టర్కు (ఏ.ఐ.కే.ఎం.ఎస్) వినతి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) జిల్లాలో వ్యవసాయ రంగానికి సరిపడా యూరియా అందించాలని, వర్షాల మూలంగా నష్టపోయిన పంటలను గుర్తించి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు- కూలి సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా అధ్యక్షుడు జ్వాలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్లో తెలంగాణ రాష్టనికి 10 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం పడుతుందని అన్నారు. ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తే ఇప్పటివరకు 9 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు



మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల మూలంగా యూరియా కొరతతో రైతులు నరకయాతన పడుతున్నారని, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుందని, యూరియా పంపిణి కేంద్ర%శీ% వద్ద రైతులు వేలాదిగా క్యూ లైన్ లో వారల తరబడి ఇబ్బంది పడుతున్నారని, ఆకలి దప్పులు మరిచి అరణ్య రోధనకు గురవుతున్నారని, వారం రోజులు లైన్ లో నిలబడిన 3 యూరియా కట్టలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని, యూరియా ఎప్పుడు ఇస్తారో తెలియక, రోజుల తరబడి లైన్ లో నిలబడి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు, వెంటనే ప్రభుత్వం వ్యవసాయానికి సరిపడ యూరియా అందించాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాల్సింది పోయి, కేవలం కేంద్ర ప్రభుత్వం కి లేఖలు రాసి చేతులు దులుపుకుందని, ఓట్లు సీట్లు తప్ప రైతాంగ సమస్య పై స్పందించడం లేదని, 4 నెలల నుండి రైతులు ధర్నా లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా సరిగా పట్టించుకోవడం లేదని, యూరియా స్థానంలో నానో యూరియా ని వాడమనిరైతుల పై ఒత్తిడి చేస్తున్నారని, నానో యూరియా పట్ల రైతులకు ఎలాంటి అవగాహనా కల్పించకుండా ఇలాగ వ్యవహరించడం సరికాదని, ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారస్థులు బ్లాక్ మార్కెట్ లో ఒక్క యూరియా కట్ట ని 600 రూపాయల కి అమ్ముకుంటున్నారని, వెంటనే యూరియా కొరతని నివారించి, సరిపడా యూరియా ని అందించాలని అన్నారు. మండలంలోని మందుల షాపు దుకాణాల యజమాన్యాలు యూరియా నిల్వ ఉన్నప్పటికీ వేరే వస్తువు కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామని రైతులను ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే వాటిని గుర్తించి మందుల షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.మరోవైపు గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలతో అనేక ప్రాంతాలలో పంటలు నీట మునిగి కొట్టుకుపోయాయని ఇసుక మేటలు తేలి పంటలు నష్టపోయాయని ఇలాంటి పంటలను వెంటనే గుర్తించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జి రవి, కల్లూరి అయోధ్య, బి నగేష్, ఎం వెంకటేశ్వర్లు, వెంకన్న, నరసయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు'

## ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదు

- మాదిగ పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం
- మహా ఆది సేవా సంస్థ సభ్యులు డాక్టర్ విజయకుమార్.



వరంగల్ (లోకల్ గైడ్ ) : మాదిగ నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని డాక్టర్ అల్వాల విజయకుమార్ అన్నారు. మహా ఆది సేవ సమితి(మాస్)మాదిగ కులంలోని పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం చేయడం లో భాగంగా సోమవారం విద్యార్థి స్వస్థలం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నిరుపేద తండ్రిని కోల్పోయిన అనాధ విద్యార్థి బరిగల కావేరి వరంగల్ జిల్లా వాగ్దేవి కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతుండగా ఫీజు, బుక్స్ నిమిత్తం మాస్ సంస్థ పెద్దలు డాక్టర్ అల్వాల విజయ్ కుమార్, డాక్టర్. సీనపెల్లి విక్రమ్ కుమార్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ సినపల్లి హరీష్, గాయల సుమన్, జోగుల సంపత్. విద్యార్థి బరిగల కావేరి (బీటెక్ సెకండియర్)కి 10,000లు సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం మీద మాస్ సంస్థ గత 5 సంవత్సరాలుగా మాదిగ కులానికి చెందిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో 205 మాదిగ విద్యార్థులకి సహాయం చేయడం జరిగినదనీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటివరకు మొత్తం రూ. 25,88,208 రూపాయల సహాయం చేసినట్లు తెలిపారు. ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని మాదిగ కులంలో పుట్టి ఉన్నత విద్యాభ్యశించి వివిధ హెూదాలలో ఉద్యోగం చేస్తున్న అంబేద్కర్ వాదులు మాస్ లో సభ్యులుగా చేరి నెల నెల చందాలు వేసుకొని" మాస్ " రిజిస్టర్డ్ సంస్థ ద్వారా పేద పిల్లల చదువుకి అవసరమైన సహాయం చేయడం జరుగుతంది అని తెలియచేసారు. ఎవరైనా పేద మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.

## పలు పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం జిల్లా : సత్తుపల్లి : లోకల్ గైడ్ :సత్తుపల్లి పట్టణం సిద్దారం రోడ్, విజేత హాస్పిటల్ రోడ్ లో వేంసూర్ మండలం లో కల్లూరు గూడెం, అడవి రామన్న పాలెం గ్రామాలలో పరామర్శ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. డోనవల్లి రఘు అమ్మ కీ శే లు అన్నపూర్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సత్తుపల్లి విజేత హాస్పిటల్ రోడ్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు చెల్లెలు కీ శే లు ఆలమూరి లలిత కుమారి దశ దిన కర్మ కార్యక్రమం పాల్గొన్నారు.వేంసూర్ మండలం అడవి రామన్న పాలెం గ్రామం లో కీ శే లు దొడ్డా గణపతి రెడ్డి, రామన్న పాలెం గ్రామం లో ఎలకపూడి బాబు రావు మేనల్లుడు ఇటీవల మరణించగా ఇరువురు చిత్రపటలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు



కల్లూరు గూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ గంగరాజుని కలుసుకొని, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సత్తుపల్లి పట్టణం, మండలం, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బొల్లారంలో శాంతి కమిటీ సమావేశంలో

-పాల్గొన్న..స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏం.రవీందర్ రెడ్డి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం పోలీస్ ల ఆధ్వర్యంలో సోమవారం కెబిఆర్ కాలనీలోని సాయి బాబా దేవాలయంలో శాంతి కమిటీ సమావేశం జరిగింది. గణపతి నవరాత్రులను శాంతియుతం గా, ఆహ్లాదకర వాతావరణం లో నిర్వహించుకోవాలని బొల్లారం ఇన్స్ పెక్టర్ ఎం.రవీందర్ రెడ్డి సూచించారు. మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తుందని, నాణ్యమైన పరికరాలు వాడి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా ఉత్సవాలు జరపాలని, మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెవిన్యూ అధికారి నరసింహులు నిమజ్జనానికి మున్సిపల్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ రెడ్డి మండపాల వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు దశరథ్, కిష్టా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, నాయకులు శేషా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వినాయక మండపాల కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గీతంలో మెగా రక్తదాన శిబిరం

-300 మంది రక్తదానం గిన్నిస్ రికార్డు లక్ష్యంతో బ్రహ్మకుమారీస్




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథి సందర్భంగా "సార్వత్రిక సోదర దినోత్సవం" భాగంగా ఈ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీలు, సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఆర్ఎఫ్), భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ లాంఛనంగా ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ హితం కోసం చేసే నిస్వార్థ చర్యగా అభివర్ణించారు. ఈ సందర్భంగా గీతం విద్యార్థులు సహా దాదాపు 160 మంది స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. మొత్తం 300 మంది రక్తదాతలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతలకు బ్రహ్మకుమారీలు ప్రశంసా పత్రాలు, రిఫ్రెష్ మెంట్లు అందజేశారు.శిబిరంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్, రెడ్ క్రాస్ వైద్యులు విద్యార్థులను ప్రేరేపిస్తూ చురుకుగా వ్యవహరించారు. వైద్య నిపుణుల ప్రకారం, ఒక యూనిట్ రక్తం ముగ్గురు నుంచి నలుగురి ప్రాణాలను కాపాడగలదని, రక్తదానం చేసిన వారిలో ఇనుము స్థాయిలు నియంత్రణలో ఉండటంతో పాటు గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుందని తెలిపారు. రక్తదానానికి ముందు జరిగే ఉచిత ఆరోగ్య పరీక్షలు అనేక సమస్యలను ముందుగానే గుర్తించడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల ప్రకారం, భారతదేశం, నేపాల్‌లలో కలిపి లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలన్నది తమ లక్ష్యమని తెలిపారు.



## రైతులకు న్యాయం చేయాలంటూ బిజెపి ఆధ్వర్యంలో

-ర్యాలీ, ధర్నా పాల్గొన్న..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిన్నారం మండల పరిధిలోని గ్రామస్థుల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహా ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు.గ్రామస్తులు వివరించిన ప్రకారం, జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1, జంగంపేట్ 376 కింద ఉన్న సుమారు 180 ఎకరాల భూములను గత ప్రభుత్వ హయంలో స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. మా భూములు మాకు తిరిగి ఇస్తారా? లేదా 600 గజాల హెచ్ఎండి లేఔట్ రూపంలో పంచుతారా అనే సందేహాన్ని వారు అధికారులు, ప్రజా ప్రతినిధుల ముందుంచారు. గత నాలుగు సంవత్సరాలు గా సమస్య పరిష్కారం లేకపోవడం వల్ల తమకు న్యాయం జరగలేదని, ఈ కారణంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నామని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ..రైతుల భూములను అన్యాయంగా తీసుకోవడం అత్యంత దుర్మార్గం, రైతులు న్యాయం పొందే వరకు బిజెపి పార్టీ వారి పక్షాన పోరాడుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, దేశ్ పాండే, ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్, వీరేష్, అశోక్, యాదయ్య, సీతరాజు, యాదగిరి, దుర్గేష్, మల్లేష్, ప్రవీణ్, బాధిత రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలి..కేటీఆర్ సవాల్

-20 నెలల పాలనలో రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించి

-ఉపఎన్నికలకు సిద్ధమవ్వాలని డిమాండ్

హైడ్రా అరాచకాలు అభివృద్ధిని అతలాకుతలం చేశాయంటూ ఆరోపణలు



శేరిలింగంపల్లి, లోకల్ గైడ్ (ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి, ఉపఎన్నికల్లో మళ్లీ గెలవాలని ఆయన డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించమని కేటీఆర్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఓటమి భయంతో వణికిపోతున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధి హైడ్రా అరాచకాలతో అతలాకుతలం అయిందని కేటీఆర్ విమర్శించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం అన్న తిరుపతి రెడ్డి అక్రమ నిర్మాణం కూల్చే ధైర్యం హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతూ, పెద్దల జోలికి మాత్రం పోరని మండిపడ్డారు.బీఆర్ఎస్ పది ఏళ్ల పాలనలో రాష్ట్రం విద్యుత్ సంక్షోభం నుంచి బయటపడిందని, ఫ్లైఓవర్లు, ఆసుపత్రులు, రైతు బంధు, పెన్షన్లు పెంపు వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 20 నెలల్లో నే భారీ అప్పులు చేసి, అభివృద్ధి పేరుతో ఏమీ చేయలేదని తీవ్రంగా విమర్శించారు. నాయకులు మోసం చేసినా కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెలలో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే ఉపఎన్నికలలో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రోజా రంగారావు, వాల హరీష్ రావు, విద్యార్థి నాయకుడు రవీందర్ యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కె.ఎన్. రాములు, దొంతి చిన్న ముదిరాజ్, ముద్దంగుల బాబు మల్లేష్, శ్రీకాంత్, మహిళలు కలిదిండి రోజా, శ్రీలత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిందెశ్వరి ప్రసాద్ మండల్ 107వ జయంతి వేడుకలు



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని జ్యోతిరావు ఫూలే, అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం బిపి మండల్ 107వ జయంతి కార్యక్రమాన్ని బిజినపల్లి మండలం బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు అప్పల మాసయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ మరియు బీసీ ప్రజల ఆరాధ్యుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ ( బిపి మండల్ ) 1918వ సంవత్సరం ఆగష్టు 25వ తేది రోజు బిహార్ రాష్ట్రం లోని బనారసు అనే గ్రామంలో వెనుకబడిన కులానికి చెందిన బీసీ కుటుంబంలో జన్మించారు. బిపి మండల్ 40 సిఫార్సులతో కూడినటువంటి మండల్ కమిషన్ ను 1979వ సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ ఆధ్వర్యంలో భారత పార్లమెంట్ ప్రవేశపెడితే పార్లమెంట్ ఆమోదం పూర్తి స్థాయిలో పొందలేదు 1982వ సంవత్సరం ఏప్రిల్ 13వ తేది రోజు బిపి మండల్ మరణించారు. 1990వ సంవత్సరం ఆగష్టు 7వ తేది రోజు అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ ప్రతాప్ సింగ్ ( విపి సింగ్ ) మండల్ కమిషన్ లోని ఒక అంశం భారతదేశం వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజలకు సామాజిక, సమన్యాయం కోసం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 44 శాతం రిజర్వేషన్ ను కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలలో 27 శాతం రిజర్వేషన్ ను భారత పార్లమెంట్ లో ఆమోదం తెలియజేశారు ఇప్పటికీ 35 సంవత్సరాలు పూర్తి అయింది కాని 40 సిఫార్సుల మండల్ కమిషన్ పార్లమెంట్ లో పూర్తి స్థాయిలో ఆమోదం పొందలేదు కావున యావత్ భారతదేశం లోని బీసీ ప్రజలు అందరూ ఏకమై,ఉధృతంగా ఉద్యమం చేసి మండల్ కమిషన్ ను పూర్తి స్థాయిలో పార్లమెంట్ ఆమోదం తెలియజేసే వరకు పోరాడాలని అప్పల మాసయ్య యాదవ్ పిలుపునిచ్చాడు ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆగష్టు 7వ తేది మండల్ డే కార్యక్రమాన్ని మరియు ఆగష్టు 25వ తేది బిపి మండల్ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని యావత్ భారతదేశం లోని బీసీ ప్రజల ను అయన కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు అంతటి రాజేందర్ గౌడ్, సత్యశీల సాగర్, వంగ రామన్ గౌడ్, గంగనమోని శివ, శంకర్ గౌడ్, అబ్బ కరుణాకర్, ఉప్పనమోని శ్రీను, నరేందర్ గౌడ్, గోపాల్, ఆల్లోజి, పర్వతాలు యాదవ్,మమ్మాయిపల్లి శ్రీనివాసులు, అనిల్ గౌడ్,రాజశేఖర్, మంగంపేట శ్రీనివాసులు మరియు బీసీ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామాలకు నూతన రోడ్డును వేయాలి: బీఎస్పీ



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ నుండి నల్లవెల్లి, మీదుగా నంది వడ్డేమాన్, అల్లిపూర్ గ్రామాలకు నూతన రోడ్డు వేయాలని బీఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్, సీనియర్ నాయకులు కుసునూరు శ్రీను లు అన్నారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో చంద్రశేఖర్ గారికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు వందలాది ప్రజలు నాగర్ కర్నూల్ నుండి నల్లవెల్లి, నంది వడ్డేమాన్, అల్లిపూర్ గ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని పేర్కొన్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, మహిళలకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. తక్షణమే ఆ గ్రామాలకు రోడ్డు మంజూరు చేసి, ఒకవేళ రోడ్డు ఇంతకుముందే మంజూరు అయ్యి ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు

# విద్యారంగ సమస్యలు పరిష్కరించా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మౌని బంగారు బాబు




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నది. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి కళాశాలలు సర్టిఫికెట్స్ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నాయి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకోస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యారంగం గురించి పట్టించుకోవడం లేదు అని ఎన్నికల సమయంలో మాత్రమే విద్యార్థులుగుర్తుకు వస్తారని రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు , హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యారంగంలో అన్ని సమస్యలే వున్నాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రి గా వుండి విద్యారంగంలో వున్న సమస్యలన్నింటినీ గాలికోదిలేసాడు అని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన నిద్ర నుంచి మేల్కొని విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో నగర సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భరత్ కన్వీనర్ రమేష్, కళాశాల ప్రెసిడెంట్ శివ, మున్నా, వెంకటరెడ్డి, బాలకృష్ణ, నిశాంత్, ప్రసాద్ విద్యార్థులు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా శిఖరం మదర్ థెరిస్సా

## డాక్టర్ అశోక్ పరికిపండ్ల



(లోకల్ గైడ్ మహబూబాబాద్) మదర్ తెరిస్సా జయంతిని పురస్కరించుకుని ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నినాదంతోనే విశ్వానికే మాతృమూర్తిగా పేరుగాంచారు మదర్ తెరిసా, మానవత్వానికి మించిన దైవం ఉండదని చాటి చెప్పిన గొప్ప మహిళ, ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి భారత్లోని కలకత్తా మురికివాడలోని అభాగ్యుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి, మదర్ తెరిసా తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి కష్టాల్లో ఉన్నవారినీ, వెతికి మరి సాయం అందించి అమ్మగా మారింది. ఆఖరికి తన జీవితాన్ని వారి సేవ కోసం ఫణంగా పెట్టి ఒకానొక సమయంలో యాచనా కూడా చేసిన మహోన్నత వ్యక్తి మదర్ తెరిసా, మంచి, మానవత్వం, దయాగుణం, సహాయ తత్వం అనేవి ప్రతి ఒక్క మనిషి అలవర్చుకోవాలని, భగవంతుడు మనకు ఇంతటి గొప్ప జీవితాన్ని ఇచ్చింది ఎంతో కొంత పరలకు సహాయపడటానికి అని చెప్తుంటారు, భారతీయులతో అమ్మ అని పిలిపించుకున్న అంతటి మహోన్నత వ్యక్తి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అనిపిస్తుంది. బాల్యం: 1910 ఆగస్టు 26న జన్మించిన మదర్ తెరిసా అసలు పేరు ఆగ్నేష్ గోన్సా బోజాక్షుయు, తల్లిదండ్రులు డ్రానా ఫైల్ బీజాక్షుయు తండ్రి నికోలా బోజాక్షుయు. మదర్ తండ్రి కూడా ఇతరులకు సేవ చేయడంలో ముందుండేవారు అనాథల కోసం ఇప్పటికీ ఎంతోమందికి అన్నం పెడుతుంది. తండ్రి సేవ తత్వాన్ని ఉనికిపుచ్చుకున్న మదర్ తెరిసా అనారోగ్యంతో తండ్రి 1919లో కన్నుమూయగా, ఆయన మరణాన్ని చూసి తీవ్ర ఆవేదనకు గురైంది. సేవలు:12 ఏళ్ల వయసులోనే సేవకు అంకితమైన మదర్ తన 18 యేట సిస్టర్స్ ఆఫ్ లోరేటో సంఘంలో చేరింది. ఆ సంస్థకు చెందిన కొలకత్తాలోని స్కూలుకు 1937 మే 4న భారత్కు వచ్చారు. కోల్కత్తాలోని మురికివాడలోని ప్రజల దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయారు. దీంతో ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి మానవ సేవకు శ్రీకారం చుట్టారు. అనాథల కోసం మోతి జిల్ అనే పాఠశాల ఏర్పాటు చేసి వారి పోషణకు తగిన నిధులు లేకపోవడంతో కలకత్తా వీధుల్లో జోలే పట్టి కడుపునింపారు. ఆమె సేవా నిరతిని గుర్తించిన కొందరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సాయంగా నిలిచారు. ఆర్థికంగా ఆ స్కూలుకు సాయం లభించడంతో 1950లో వాటికన్ అనుమతితో మిషనరీస్ ఆఫ్ చారిటీ సంస్థ ఏర్పాటు చేశారు ఆ సంస్థ ద్వారా దాదాపు 45 ఏళ్లు ఎందరో అభాగ్యులు, పేదలు, రోగులకు సేవలు అందించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారి సంరక్షణ కోసం ఆశ్రమాలు, హెచ్ఐవి ఎయిడ్స్ వంటి రోగులకు, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఆవాసాలు, ఆహార కేంద్రాలు, పాఠశాలలను సైతం ఏర్పాటు చేశారు.తెరిస్సా సేవలు కేవలం భారత్ కే పరిమితం కాలేదు ఆసియా, ఐరోపా, ఆఫ్రికా రోమ్ ,టాన్జానియా, ఆస్ట్రియాలకు సైతం తన సేవలను విస్తరించారు. కేవలం నిరాశ్రయులకే కాకుండా వరద బాధితులకు, అంటు రోగాలు సోకిన వారికి, శరణార్థులు అందులో దివ్యాంగులు వృద్ధులకు, మద్యపాన వ్యసనానికి బానిస అయిన వారికి సైతం తెరిసా సేవలందించారు. ఎక్కడో విదేశాల్లో పుట్టి సేవా మార్గంలో పయనించి భారతదేశంలోని కలకత్తాలో స్థిరపడి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని చేరదీసి చేపట్టిన తల్లి మదర్ తెరిసా. పట్టుకుంటే ఆ రోగం తమకు ఏక్కడ అంటుకుంటుందోనని కుటుంబ సభ్యులను సైతం రోడ్డున పడేసిన అభాగ్యులు సైతం మదర్ తెరిసా పుణ్యమా అని కోలుకున్నారు. ఇక బతికే అవకాశం లేదని అనుకున్న ఎందరో చివరి రోజుల్లో మదర్ తెరిసా సపర్యలతో బాధల్ని మర్చిపోయారు కొందరు అభాగ్యులు. భారత అధికారుల సహాయ సహకారాలతో పాడుబడిన హిందూ దేవాలయాన్ని పేద ప్రజల ధర్మశాల గా మార్చి వేశారు. ఆమె దానికి కాళీఘాట్ పరిశుద్ధ హృదయనిర్మల నిలయం అని పేరు పెట్టారు. ఈ నిలయానికి వచ్చే వారికి వైద్య సహాయాన్ని అందించి వారి నమ్మకాల ప్రకారం ఆచార కర్మలను అనుసరించి గౌరవంగా చనిపోయే అవకాశం కల్పించారు. ముస్లింలు కురాన్ చదివేవారు, హిందువులకు గంగాజలం అందించేవారు, కేథలిక్ స్కూల్ వారి ఆచారం ప్రకారం అంత్యక్రియలు జరిపించేవారు. అవార్డులు: మదర్ తెరిసాకు 1951 లో భారత పౌరసత్వం లభించింది. ఈమె సేవలకు అందరికంటే ముందుగానే గుర్తించిన భారత ప్రభుత్వం 1961 లోనే ఆమెకు పద్మశ్రీ అవార్డును అందించింది. 1972లో అంతర్జాతీయ అవగాహనకు గాను జోహార్ లాల్ నెహ్రూ అవార్డు లభించింది. 1979లో ఆమె సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం నోబెల్ శాంతి బహుమతి లభించింది. భారత అత్యున్నత పౌర పురస్కారం 1980లో భారతరత్న ఆమెను వరించింది. 2003లో అప్పటి పోప్ జాన్ పాల్ చే సెయింట్ (దేవత)గా వాటికన్ సిటీ ప్రకటించి0ది. మరణం 1997 సెప్టెంబర్ 5 న మదర్ తెరిసా అనారోగ్య కారణాలతో మరణించారు.ఆమె చనిపోయే నాటికి మదర్ తెరిసా మిషనరీస్ ఆఫ్ చారిటీ లో 4000 మంది సన్యాసులు, 300 మంది అనుబంధ సోదర సభ్యులు, లక్ష మందికిపైగా సాధారణ కార్యకర్తలతో పాటు 123 దేశాలలో, 610 శాఖలుగా ఉన్నట్లు గణా0కాల ద్వారా తెలుస్తోంది. ఆశయం అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికీ కూడా ఆమె పేరున స్థాపించబడ్డ మిషనరీస్ ఆఫ్ చారిటీ సంస్థ ప్రపంచంలోనే అనేక దేశాల్లో విస్తరించి ఎందరో మహానుభావుల విరాళాలతో చక్కగా ముందుకు నడుస్తోంది. ప్రతి ఒక్కరూ దైవాన్ని చూడాలి, బాధల్లో ఉన్నవారికి తమ వంతుగా సేవ చేయాలి అనే భావన అందరిలోనూ కలగాలి అనే మదర్ తెరిసా ఆశయానికి మనమందరం పునరంకితమవుధాం

# రుద్రారం శ్రీ గణేష్ దేవాలయానికి

-పాదయాత్రగా చేరుకున్న కాట దంపతులు





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తమ నివాసం నుండి రుద్రారం శ్రీ గణేష్ (గణేష్ గడ్డ) దేవాలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ రుద్రారం రామాలయం వద్ద పాదయాత్రలో చేరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దేవాలయం వరకు నడిచి వెళ్లారు. ఆలయానికి చేరుకున్న అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

-పాల్గొన్న..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని పఠాన్ చేరు డివిజన్ లో గల శాంతినగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, నర్రా బిక్షపతి, నరసింహారెడ్డి, శంకరప్ప, అంజిరెడ్డి, కాలనీ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి

ప్రజావాణికి 39, దరఖాస్తులు

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :జిల్లాలో ప్రజల సమస్యలపై అధికారులు మరింత సత్వర చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అమరేందర్, తో కలిసి ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చిన 39 దరఖాస్తుల ను, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలు తీరుతాయని ఎంతో నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి వస్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీలైనంత వరకు సమస్యలకు సంబంధించిన పరిష్కారాలు అప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు తమ లాగిన్ లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత వినాయక చవితి, మట్టి గణపతులతో ప్రకృతికి రక్షణ,

కాలుష్యరహిత ఉత్సవాలకై కలెక్టర్ పిలుపు,




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,:వినాయక చవితి మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ. ప్రతి సంవత్సరం ఇది కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతుందని, కానీ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే మార్పు అవసరం అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పర్యావరణ కాలుష్యము నియంత్రణ మండలి, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతులను మాత్రమే పూజిద్దాం. పర్యావరణ హితమైన పద్ధతుల్లో ఉత్సవాలను జరుపుకుందాం మని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గణేశ్ చతుర్థి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలని అందరికీ సూచించారు. పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఈ మట్టి విగ్రహాలు సహజసిద్ధంగా కరిగిపోతాయి కాబట్టి జల వనరులకు ఎటువంటి హానీ కలిగించవని వివరించారు. అదే సమయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (%ాశీ%) తో తయారు చేసిన విగ్రహాలు, వాటిపై ఉపయోగించే రసాయనిక రంగులు నీటిలో కరుగుతూ నదులు, చెరువులు, కాలువలు, బావులు వంటి నీటి వనరులను కలుషితం చేసే ప్రమాదం ఉందని సూచించారు. దీనివల్ల నీటి జీవవైవిధ్యం నాశనమయ్యే అవకాశం ఉందని, అలాగే మనుషుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడతాయని వివరించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన జీవన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఈ పండుగను ఆధ్యాత్మికత, భక్తి, ఆనందం తో పాటు పర్యావరణహితం గానూ మార్చుకుందాం అని ప్రజల కు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.. ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, "ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని మాత్రమే పూజించాలి" జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ దివ్య, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# విజయ కార్డియాక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

డాక్టర్ చందులాల్ రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కడియాల కుంటలో తండాలో వైద్య శిబిరం విజయవంతం

భారీగా పాల్గొన్న తండ ప్రజలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండాలో షాద్నగర్ విజయ కార్డియాక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ చందూలాల్ రాథోడ్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధించిన వ్యాధుల గురించి, బిపి, షుగర్ గురించి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి తగు సూచనలు మరియు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరంలో తండాకు చెందిన దాదాపు 200 మంది తమ యొక్క ఆరోగ్యానికి సంబంధించిన వివిధ పరీక్షలు చేయించుకోవడం జరిగింది. తండకు చెందిన చాలామందికి షుగరు ఎక్కువగా మందికి ఉందని షాద్నగర్ చుట్టుపక్కల ఏ గ్రామంలోనూ ఇంత మందికి షుగర్ ఉన్నట్లు చూడలేదని డాక్టర్ చందులాల్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా వ్యాధిని మొదటి దశలను గుర్తించి తగు జాగ్రత్తలు మరియు వాటికి తగిన మందులు వాడుకుంటే ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, తావ్సింగ్, శంకర్, రెడ్యా, సేవ్య , పీరియా, మోహన్, శ్రీను, రాజు, ప్రవీణ్ మరియు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు ఈరోజు నల్లగొండ మండల ఏవో శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సొసైటీలకు వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు స్వాధీనం చేసుకుంటున్నారని,మార్కెట్‌లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందనిఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం పోరాడాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్‌కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని అధికారులు చెప్పినా, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అక్రమ నిల్వలు చేస్తున్న దళారులు, వ్యాపారస్తులపై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న ,మానుపాటి ఎల్లయ్య, కుడుతాల భూపాలు ,వెంకన్న నరసింహ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి -కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీ వాసులు కాలనీలో ఉన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..కాలనీవాసులు నన్ను కలిసి పలు సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. కాలనీలో తలెత్తిన సమస్యలను నేను స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. అలాగే పిఏసి ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డ్రైనేజీ, మంజీరా నీటి సమస్యలను విడతల వారీగా పరిష్కరించే చర్యలు తీసుకుంటాం. మియాపూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అందమైన, ఆహ్లాదకరమైన వాతావరణంతో అభివృద్ధి చెందేలా కృషి చేస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే నాకు తెలియజేయాలని కోరుతున్నాను. మెరుగైన ప్రజా జీవనానికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ కె.కృష్ణ చారి, సాయిబాబు, వీరేందర్, బివిఎన్ ప్రసాద్, వెంకట్ రెడ్డి, శ్రీధర్, సురేందర్‌నాథ్, గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,లోకల్ గైడ్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టిజిపిసిబి నిర్వహంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలొ బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి , చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని అన్నారు . మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు ఈరోజు నల్లగొండ మండల ఏవో శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సొసైటీలకు వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు స్వాధీనం చేసుకుంటున్నారని,మార్కెట్‌లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందనిఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం పోరాడాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్‌కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని అధికారులు చెప్పినా, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అక్రమ నిల్వలు చేస్తున్న దళారులు, వ్యాపారస్తులపై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న ,మానుపాటి ఎల్లయ్య, కుడుతాల భూపాలు ,వెంకన్న నరసింహ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి క్రీడాకారుడు ఉన్నత స్థాయికి ఎదగాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

క్రీడలకు సొంతంగా రూ. 2లక్షల అందజేత

క్రికెట్ కిట్ల కోసం రూ.1లక్ష

చెస్, వాలీబాల్ క్రీడాకారులకు చెరో పాతికవేల డబ్బులు అందజేత

క్రీడలకు ఎమ్మెల్యే కృషినీ అభినందిస్తున్న క్రీడాకారులు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్రంలో క్రీడల పేరు చెబితే షాద్ నగర్ ప్రాంతం పేరు గుర్తుకురావాలని, ప్రతి క్రీడాకారుడు ఉన్నత స్థాయికి ఎదగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో క్రీడలకు సంబంధించి ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. రూ 2 లక్షలు క్రీడాకారులకు నగదు అందజేశారు.

క్రికెట్ కిట్ల కోసం షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు కబీర్ మరియు క్రికెట్ కోచ్ చిన్న (రవితేజ)కి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో క్రికెట్ క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్ కిడ్స్ మెటీరియల్ కి 1లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ ప్రాంతానికి చెందిన అథ్లెట్ క్రీడాకారుడు శంకర్ మనకు ఆదర్శం కావాలని సూచించారు.

### చదరంగం క్రీడాకారులకు..

అదేవిధంగా షాద్ నగర్ చెస్ అకాడమీ నిర్వాహకులు మరియు చెస్ కోచ్ వానరసి జగన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో చదరంగం క్రీడాకారుల ఆధ్వర్యంలో చెస్ బోట్సు టైమర్స్ మెటీరియల్ కి 25వేల రూపాయలు అందివ్వడం జరిగిందనీ జర్నలిస్ట్ జగన్ మీడియా తెలిపారు. క్రీడల కోసం ఎమ్మెల్యే శంకర్ పడే తాపత్రయం తమను ఎంతో ముగ్ధలను చేస్తుందని పేర్కొన్నారు.

### షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ కు సాయం

షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు వాలీబాల్ కోచ్ ఉస్మాన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో వాలీబాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్టు తదితర మెటీరియల్ కోసం రూ.25000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎవరు మమ్మల్ని ఇలా గుర్తించలేదు

ఎవరు మమ్మల్ని ఇలా ఆర్థికంగా గుర్తించలేదని తమ అవసరాలకు అనుగుణంగా ప్రోత్సహించలేదని క్రికెట్ క్రీడాకారులు చిన్న చెస్ క్రీడాకారుడు కోచ్ వారణాసి జగన్ అదేవిధంగా వాలీబాల్ కోచ్ ఉస్మాన్ తదితరులు అభిప్రాయపడ్డారు. క్రీడలను ప్రశంసించడమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సామాగ్రిని అందజేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుంటారని వారణాసి జగన్ పేర్కొన్నారు. పలు సందర్భాల్లో చెస్ క్రీడల కోసం ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అదే విధంగా అన్ని క్రీడలకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో 2.75 కోట్లతో మినీ స్టేడియం అత్యాధునికరణ వసతులతో శంకుస్థాపన చేయడం కూడా ఈ ప్రాంత క్రీడాకారులు మర్చిపోలేరని పలువురు క్రీడాకారులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

# నాయకులు, అభిమానులు,కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య.. కన్నుల పండుగగా...ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు..

గ్రామాల్లో కేక్ కటింగ్ లు ఆలయాల్లో పూజలు.. పండుగ వాతావరణం.

హాజరైన బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు..

శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి .

వివిధ రకాల పండ్లతో తయారుచేసిన... గజమాలను.. క్రేన్ సహాయంతో.. కంచర్లకు.. అతిధులకు అలంకరణ.







గిరిజనుల డాన్సులు, కోలాట బృందాల విన్యాసాలు,.. బ్యాండ్ మేళాలతో.. బాణాసంచా పేలుళ్లతో.. అట్టహాసంగా స్వాగతం.

నల్లగొండ జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి 52వ జన్మదిన సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే నాయకులు అభిమానులు కార్యకర్తలు.. వివిధవర్గాల సంఘాల నాయకులు.. కంచర్లను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 10 గంటలకు తమ స్వగ్రామం ఉరుమడ్లలోని కార్యకర్తలు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని పలు వార్డులలో.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీ / ఆవాస గ్రామాలలో కంచర్ల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అంత మర్రిగూడ బైపాస్ రోడ్ లో ఎల్లమ్మ గుడి లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వందలాదిగా నాయకులు కార్యకర్తలు, వెంటరాగా, వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా తయారు చేయించిన ,భారీ గజమాలను క్రేను సహాయంతో స్వామి వివేకానంద విగ్రహం వద్ద... కంచర్లకు..ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు.. అలంకరించారు.గిరిజన నృత్యాలతో,కోలాట బృందాల విన్యాసాలతో, బ్యాండ్ మేళాలతో,భారీ ఎత్తున స్వాగతం పలికారుఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన... రక్తదాన శిబిరాన్ని.. మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి , మాజీ చైర్మన్లు మాజీ శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం...వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య.. పూర్ణకుంభంతో వేదికపైకి తోడ్కొని నివచ్చారు.. వేదికపై.. హిందూ, ముస్లిం, క్రైస్తవ.. మత పెద్దలు ప్రార్ధనలతో ఆశీర్వదించారు... భారీ ఎత్తున తరలివచ్చిన అభిమానులు కార్యకర్తల కరతాళ ధ్వనుల మధ్య.. మాజీ మంత్రి గుంటగండ్ల జగదీశ్ రెడ్డి కేక్ కట్ చేసి.. కంచర్లకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ముఖ్య అతిధులుగా వచ్చిన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.. పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య, నియోజకవర్గ వ్యాప్తంగా, సందడిగా ఒ క పండుగగా జరిగిన వేడుకల్లో.. నాయకులందరికీ నూతనోత్సాహం కలిగించినట్లయినది.. ఈ వేడుకలలో నల్లగొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ నల్ల మోతు భాస్కరరావు చిరుమర్తి లింగయ్య నోముల భగత్ కుమార్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి చక్రం అనిల్ కుమార్ హుజూర్నగర్ పార్టీ ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఖడ్గం సత్తయ్య గౌడ్ చీర పంకజ్ యాదవులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి,రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, కంచనపల్లి రవీంద్రరావు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ, ఎస్కే కరీం పాషా, నారబోయిన బిక్షం, మైనం శ్రీనివాస్ తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న, లోడంగి గోవర్ధన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, జమాల్ ఖాద్రి, శంషుద్దీన్ అన్వర్, మహిళా నాయకులు, యాట జయప్రద రెడ్డి, వనపర్తి జ్యోతి, కోండ్రస్వరూప మర్రి రేణుక, కొప్పోలు విమలమ్మ, మాజీ సర్పంచ్ విజయ, కంచర్ల విజయ రెడ్డి.. ఝాన్సీ.. సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి సందీప్ రెడ్డి... జనార్దన్ రావు రత్నగిరి శ్రీనివాస్ పెరికె యాదయ్య సూర మహేష్, దండంపెల్లి సత్తయ్య కంకణాల వెంకటరెడ్డి, పురుషోత్తం రెడ్డి, కదారి కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, అలుగుబెల్లి నరసింహారెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణికి 328 దరఖాస్తులు



కరీంనగర్ ఆగష్టు 25:లోకల్ గైడ్ :కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 328 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఆన్లైన్లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లా అధికారులతో సమావేశం ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే స్వీకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇండ్లు మంజూరై నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేయని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన దరఖాస్తుదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సూచించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డి ఆర్ డి ఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేర్పించాలని అన్నారు. గ్రూపులలో చేరడం ద్వారా విద్యార్థులకు సమావేశాలు, అకౌంట్స్, బిజినెస్ స్కిల్ వంటి వాటిల్లో అవగాహన వస్తుందని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండగల నేపథ్యంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రోడ్లపై, మురుగు కాలువల్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు రానున్న వారం రోజుల్లో అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డి ఆర్ వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



# వివేకానంద కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



:లోకల్ గైడ్ కరీంనగర్ ఆగష్టు 25 :వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈరోజు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ . శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ గారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యొక్క ధ్యేయాలు మరియు ఎన్ఎస్ఎస్ యాక్టివిటీస్ ని విద్యార్థులకు వివరించడం, ముఖ్యంగా బ్లడ్ డొనేషన్, ప్లాంటేషన్, డిజాస్టర్ రిలీఫ్, మరియు సోషల్ సర్వీస్ క్యాంప్స్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.




కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా సామాజిక స్పృహని అలవర్చుకొని తనవంతుగా సమాజానికి సేవ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఒక నిచ్చెన లాగా ఉపయోగపడుతుందని అందుకని ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా జాయిన్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్, బీ మహేష్ ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పూర్వపు ప్రోగ్రాం అధికారి డాక్టర్ గోపికృష్ణ , విభాగధిపతులు అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు రెస్క్యూ బోట్లు కీలకం

## కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా లోకల్ గైడ్ :గల్లంతైన వారిని వెతికే పనిలో రెస్క్యూ బోట్ల ప్రాధాన్యం, వరదలు, విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు సహాయహస్తం,ఆధునిక సాంకేతికతతో రెస్క్యూ బోట్ల రూపకల్పన,సోమవారం నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని కేసరి సముద్రం చెరువు లో ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెస్క్యూ బోటు ను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. రెస్క్యూ బోట్లు కేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా, విపత్తు సమయంలో ప్రజలకు భరోసాను కూడా కల్పిస్తాయని,రెస్క్యూ బోట్ అనేది నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందని, ఒక ముఖ్యమైన సాధనమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ తెలిపినారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... భారీ వర్షాల సమయంలో గల్లంతైన వారిని వెతకడం నదులు,చెరువులు, భారీ వర్షాల సమయంలో ఎవరైనా గల్లంతైనప్పుడు, రెస్క్యూ బోట్లు వారిని త్వరగా కనుగొనడానికి సహాయపడతాయిని, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడం వరదలు, పడవ ప్రమాదాలు లేదా ఇతర విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగపడతాయిని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రెస్క్యూ బోట్లలో ప్రథమ చికిత్స కొరకు వైద్య పరికరాలు, అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెస్క్యూ బోట్లు లో సామాగ్రిని తరలించడంతోపాటు ఆహారం, మందులు మరియు ఇతర అత్యవసర సామాగ్రిని వరద ప్రభావిత ప్రాంతాలకు లేదా చేరుకోలేని ప్రదేశాలకు తరలించడానికి ఉపయోగపడతాయి. వేగవంతమైన సహాయం అందించడంలో, నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు రెస్క్యూ బోట్లు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రాణాలను కాపాడటానికి సహాయపడతాయి. రెస్క్యూ బోట్లు కష్టమైన పరిస్థితులలో పని చేయడం , వరదలు, అలలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు వంటి క్లిష్ట పరిస్థితులలో కూడా సమర్థవంతంగా పనిచేస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపినారు. రెస్క్యూ బోట్లు ఆధునిక సాంకేతికతతో, భద్రతతో రూపొందించబడయి, ఇది రెస్క్యూ ఆపరేషన్లను సురక్షితంగా నిర్వహించడానికి తోడ్పడుతుందని, ఇటీవల జిల్లాలో భారీ వర్షాల సమయంలో పోలీస్ రెవెన్యూ శాఖల తీరును కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ...... జిల్లాలో ప్రజలకు ఆపద సమయంలో మెరుగైన సేవలు వినియోగించుకునేందుకు నేడు కేసరి సముద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోటును ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వివరించారు.

# ఉద్యోగుల ఒత్తిడి నియంత్రణకు క్రీడలు అవసరం.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ కలెక్టరేట్‌లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

( లోకల్ గైడ్ కరీంనగర్ ఆగస్ట్ 25) విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. త్వరలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడడం తీవ్రమైన నేరమని, ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని ఆయన అన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్లపై చేసే వేధింపులు, అసభ్యకర కార్యకలాపాలు చట్ట ప్రకారం శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. అటువంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులను విద్యాసంస్థల నుండి తొలగించడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.ర్యాగింగ్ సమాచారం అందించడానికి డయల్ 100 లేదా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8712670744, 8712670745కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కమిషనర్ తెలిపారు. అందరి సహకారంతో ర్యాగింగ్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం ఆశా లకు ఫిక్స్ వేతనం18 వేలు నిర్ణయించాలి

## ఆశాలకు పనిభారం, టార్గెట్స్ తగ్గించాలి.

## సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించి కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందజేశారు. అనంతరం డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు . తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని డిఎంహెచ్ఓ హామీ ఇచ్చారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస వేతనం26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/- పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని తెలిపారు.జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనడంతో భయపడిన ప్రభుత్వం పార్లమెంట్ లో1500-/పారితోషికాలు పెంచుతామని ఈ మాత్రం ప్రకటనైనా చేసిందని అన్నారు. ఫిక్స్ వేతనం వచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆశాలు పనిచేయడం లేదని వాళ్ళు పారితోషకాలు తగ్గించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇచ్చిన హామీ అమలు కోసం భవిష్యత్తు లో పోరాడుతామని అన్నారు.జిల్లాలో ఆశా వర్కర్లపై తీవ్రమైన పని భారం పెరిగిందని దీంతోపాటు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీవీ స్పుటం డబ్బాలు, ఏఎన్ సి టార్గెట్స్, సబ్ సెంటర్ డ్యూటీలు, పల్లె దావకాన లో ఊడ్చే పని, టాయిలెట్ లో నీళ్లు పెట్టడం,ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. లెప్రసీ పెండింగ్ బిల్లులు, ఎన్నికల డ్యూటీల డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ధర్నాకు ఆశాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి,టీ వెంకటమ్మ,సిఐటియు జిల్లా నాయకులు అవుటర్ రవీందర్, పి సత్యనారాయణ, ఏ సుధీర్, పెంజర్ల సైదులు, యూనియన్ నాయకురాలు వసంత, స్వర్ణ, ఎస్ జ్యోతి,ఎల్ వెంకటమ్మ, బి అనూష, కవిత, పుష్పలత, ఎండి అఫీజ, ఎస్.కె సలీమా, సునీత, పతదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం

## -టీడబ్ల్యూజేఎఫ్ బలోపేతం అవసరం రాష్ట్ర అధ్యక్షుడు..మామిడి సోమయ్య




కొమురంభీం ఆసిఫాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): కాగజ్ నగర్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)ను బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు.సోమవారం కాగజ్‌నగర్‌లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని తెలిపారు. జిల్లాల్లో యూనియన్‌ను బలపరచడా నికి కృషి చేస్తున్న స్థానిక నాయకులను అభినందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు పెన్షన్ కల్పించాలని, కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. జిల్లా కొత్త కమిటీ ఈ మహాసభలో వొడ్నాల వెంకన్న (సూర్య) అధ్యక్షుడిగా, వంగరి ప్రవీణ్ (ప్రజా జ్యోతి) కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా ఫయాజ్, తెలివార్ మోహన్, హర్షద్ అలీ, కోశాధికారిగా అన్నబోయిన రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మేహరాజ్ హుస్సేన్, ఏ.నగేష్, నేషనల్ కౌన్సిల్ మెంబర్‌గా ఈర్ల సునీల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశాలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే ప్రజాభవన్ ముట్టడిస్తాం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు




నాగర్ కర్నూల్ జిల్లా(లోకల్ గైడ్) తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఉద్యోగ భద్రత ఈఎస్ఐపిఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహా ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా వైద్యాధికారి డిఎం %డ% హెచ్ఓ రవికుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోగా ఆశ కార్యకర్తలపై నిర్బంధాలు పెరిగాయని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని ఆయన అన్నారు.. పైగా ఆశ వర్కర్లు పనిచేయడం లేదని ప్రభుత్వం చెప్పడం సరైన మాట కాదని ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు కాబట్టే %ఔనూ% వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సంస్థ ఆశ వర్కర్లను గుర్తించిందని అలాంటి సంస్థ గుర్తించిన ప్రభుత్వం మాత్రం పనిచేయడం లేదని చెప్పడం సరి అయిన పద్ధతి కాదని ఆయన అన్నారు.. మరొకవైపు ప్రక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం చెల్లిస్తూ 1,50,000 గ్రాటిటీ అమలు చేస్తూ 180 రోజుల ప్రసూతి సెలవులు ప్రకటించిన అక్కడి ప్రభుత్వం మరి తెలంగాణ ప్రభుత్వం ఆశాల సమస్యలు ఎందుకు పరిష్కారం చేయదని ఆయన ప్రశ్నించారు.. లక్షల కొద్ది రూపాయల జీతాలతో మరొకరు అతి తక్కువ వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నారని ఇలాంటి అసమానతలు కొనసాగుతున్న ముఖ్యమంత్రి మాత్రం సమాజంలో అసమానతలు పోవాలని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.. అందులో భాగంగా ఆశ వర్కర్లకి ఇవ్వాల్సిన లెప్రసి ఎలక్షన్స్ డ్యూటీ డబ్బులు ఆరు నెలల కరోనా రిస్క్ అలవెన్స్ ఇదేమి చెల్లించకుండా పెండింగ్లో ఉంచుకున్నాయని ఆయన అన్నారు.. ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ప్రజా భవన్ ముట్టడిస్తామని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య శంకర్ నాయక్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ ఉపాధ్యక్షురాలు వసుంధర శివలీల జయమ్మ వరలక్ష్మి శశికళ కృష్ణవేణి చంద్రకళ శ్రీదేవి మానస భాగ్య అలివేల మంజుల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

వివేకానంద కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

:లోకల్ గైడ్ కరీంనగర్ ఆగష్టు 25 :వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈరోజు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ . శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ యొక్క ధ్యేయాలు మరియు ఎన్ఎస్ఎస్ యాక్టివిటీస్ ని విద్యార్థులకు వివరించడం, ముఖ్యంగా బ్లడ్ డొనేషన్, ప్లాంటేషన్, డిజాస్టర్ రిలీఫ్, మరియు సోషల్ సర్వీస్ క్యాంప్స్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా సామాజిక స్పృహని అలవర్చుకొని తనవంతుగా సమాజానికి సేవ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఒక నిచ్చెన లాగా ఉపయోగపడుతుందని అందుకని ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా జాయిన్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్, బీ మహేష్ ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పూర్వపు ప్రోగ్రాం అధికారి డాక్టర్ గోపికృష్ణ , విభాగధిపతులు అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన

## దుండగులను శిక్షించాలి: పిఓడబ్ల్యూ

## ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన మహిళా సంఘం బృందం



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):కుంట నుండి చింతూరు వెళ్తున్న ఆదివాసీ మైనర్ బాలికపై మద్యం తాగించి అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్ మరియు వ్యక్తులను అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్గోని ఆదిలక్ష్మి,జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ లు అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు సోమవారం వినతిపత్రం సమర్పించరు. అనంతరం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయం నందు జరిగిన ప్రగతి శీల మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి మైనర్ బాలిక బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ తన రక్తసంబంధీకుల దగ్గరికి పోదామని కుంట బస్టాండ్ కు వెళ్లి బస్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది ఆటోలో వచ్చి మేము ఆ వైపునే వెళ్తున్నామని తీసుకెళ్తామని చెప్పి మాయమాటలతో ఆటోలో ఎక్కించుకొని మద్యం తాగించి మత్తు ఎక్కించి ఆ మహిళపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.మహిళలు ఒంటరిగా పనులకు పోవాలన్న బయటకు వెళ్లాలని భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి వస్తుందని ఆరు నెలల పాప నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు వేధింపులు హత్యలు పెరిగిపోతున్నాయని,ఎంతోమంది మహిళలు వేధింపులకు గురై బయటకు చెప్పుకోలేకపోతున్నారని కారణం ఏంటంటే దగ్గర ఆధార్ కార్డు లేవని పేరుతోటి ఇంకా భయభ్రాంతులకు గురి చేస్తారని చెప్పుకోలేకపోతున్నారు.



కావున రక్షణ శాఖ తక్షణమే ఆధార్ కార్డులు ఉన్నా లేకున్నా వారికి న్యాయం రక్షణ కల్పించాలని వారు కోరారు.ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగులను అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ,వెంకటమ్మ, సంధ్య, రాధ, రమ్య, జానకి, మంగమ్మ,వనజ తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతుల విగ్రహాలనే పూజించాలి.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని.



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ జరిగే అనర్థాలను గురించి వివరించారు . దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమి అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యురియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సప్లై చేయాలి

నార్కట్ పల్లి ఆగస్టు 25 ( లోకల్ గైడ్) రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలంఅయయని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల వ్యవసాయ అధికారి గౌతమ్ గారికి వినతి పత్రం ఇచ్చి ఆఫీస్ ముందు రైతులతో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చలగాటమాడొద్దని వ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలను నిర్లక్ష్యం చేయొద్దనని తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్లు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్, నన్నేసాబ్, దండు శంకర్,మిరియాల రాములు లింగస్వామి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెలిమల తండాలో దేవాలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు

## -బోనాల పండుగలో ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాలో సోమవారం ఘనంగా జరిగిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం, భవానీ మాత దేవాలయం వార్షికోత్సవం, అలాగే సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమాలలో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్థానికులు ఆయనను ఘనంగా ఆహ్వానించి సన్మానించారు.ఉత్సవాల సందర్భంగా వెలిమల తండా ప్రాంతం భక్తులతో కళకళలాడింది. మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని నృత్యాలతో ఆలరించారు. సాంప్రదాయ వాద్యాలు, హారతుల నడుమ దేవాలయాల వద్ద ప్రత్యేక అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం తో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వందలాది మంది భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు



రైతులకు సరిపడా యురియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సప్లై చేయాలి

నార్కట్ పల్లి ఆగస్టు 25 ( లోకల్ గైడ్) రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలంఅయయని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల వ్యవసాయ అధికారి గౌతమ్ గారికి వినతి పత్రం ఇచ్చి ఆఫీస్ ముందు రైతులతో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చలగాటమాడొద్దని వ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలను నిర్లక్ష్యం చేయొద్దనని తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్లు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్, నన్నేసాబ్, దండు శంకర్,మిరియాల రాములు లింగస్వామి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు.

# పరిసరాల, పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి

## బీజేఎంసీ కమిషనర్ బి. శరత్ చంద్ర



లోకల్ గైడ్, గండిపేట్ : పరిసరాల, పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని బీజేఎంసీ కమిషనర్ బి శరత్చంద్ర అన్నారు. సోమవారం వందరోజుల ప్రణాళికలో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పురపాలక సంస్థ పరిధిలో రెండవ వ డివిజన్ క్యారీ వెల్ హెూమ్స్ లో తడి చెత్త పొడి చెత్త, హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు కమీషనర్ బి. శరత్ చంద్ర అవగాహన కల్పించారు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మీ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జి. యాదయ్య, వి. రాజ్ కుమార్,జి. వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు

# రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి.

- ఐదు నెలలుగా డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- డీలర్ల యూనియన్ ప్రెసిడెంట్ అంజయ్య.
- తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేత.



లోకల్ గైడ్/ తాండూర్: రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ... సోమవారం పెద్దేముల్ తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ కు, యూనియన్ అధ్యక్షులు అంజయ్య ఆధ్వర్యంలో, మండల సభ్యులు అందరు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17,200 మంది రేషన్ డీలర్లు కలరు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా, డీలర్లు అందరూ 2025 ఏప్రిల్, మే నెలల వారీగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వ ఆదేశానుసారము... జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించి రేషన్ బియ్యాన్ని ప్రజలకు ఉదయం ఏడు గంటలు మొదలుకొని రాత్రి 10 గంటల వరకు అవిశ్రాంతంగా,ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా పారదర్శకంగా సరపర చేసాము. అయితే, రేషన్ డీలర్లకు సంబంధించి గత ఐదు నెలల నుంచి కమిషన్ విడుదల చేయడం లేదు. దీంతో, కుటుంబాలను పోషించలేక అప్పుల పాలవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరు కాకుండా, ఒకేసారి పాత పద్ధతిలో విడుదల చేసి, డీలర్ల ఖాతాలో జమ చేయాలని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లో డీజేలు పెట్టొద్దు.

- బ్యాండ్ మేళం,భజన బృందాలతో ఉత్సవాలు జరుపుకోవాలని.
- నిమజ్జనం రోజు ఫిట్నెస్ ఉన్న వాహనాలు మాత్రమే వాడుకోవాలి.
- గణేష్ మండప నిర్వాహకులకు రూరల్ సీఐ నాగేష్ కీలక సూచనలు.




లోకల్ గైడ్/ తాండూర్: ఈనెల 27వ తేదీ నుంచి జరుపుకునే గణేష్ ఉత్సవాలు,నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల నేపథ్యంలో, ఎట్టి పరిస్థితిలో డీజేలు పెట్టొద్దు అని తాండూర్ రూరల్ సీఐ నాగేష్ తెలిపారు. సోమవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ నాగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ నాగేష్, పలువురు మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా పండగలను నిర్వహించుకోవాలని సూచించారు.ముఖ్యంగా రోడ్లకు అడ్డంగా మండపాలు నిర్మించి, రాకపోకలకు ఇబ్బందులు కలిగించొద్దని అన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రతిష్టించబోయే వినాయక మండపాల యొక్క పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమర్పించాలని సూచించారు.మండపాల వద్ద మద్యం సేవించడం, అధిక సౌండ్ పెట్టడం, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్, అగ్ని ప్రమాదాలు, జరగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా వినాయక నిమజ్జనం చివరి రోజు ఫిట్నెస్ ఉన్న వాహనాలను మాత్రమే నిమజ్జనానికి ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా మతపరమైన ప్రదేశాల వద్ద జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు ఉంచకూడదని స్పష్టం చేశారు. నిమజ్జనం రోజు డీజేలు కాకుండా, భజన బృందాలతో భజన కీర్తనలు పాడుతూ నిమర్జనం ఊరేగింపు చేయాలని స్పష్టీకరించారు. ప్రాముఖ్యంగా నిమజ్జనం చేసే ప్రదేశంలోకి మద్యం సేవించిన వారు వెళ్ళొద్దని, అదేవిధంగా నిస్సహాయకులు, అందులు, చిన్నారులు, వృద్ధులు అట్టి ప్రదేశంలో పాల్గొనదని హెచ్చరించారు.ఇందుకు సంబంధించి మండపాల నిర్వాహకులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగేష్, పెద్దేముల్ తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వేణు కుమార్, పోలీస్ సిబ్బంది, మండలంలోని ఆయా గ్రామాల మండప నిర్వాహకులు, యువకులు, ప్రజా ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి రేవ్ పార్టీపై దాడి 6 మంది అరెస్ట్

-మత్తుపదార్థాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

-మీడియా సమావేశంలో వెల్లడించిన

-మాదాపూర్ డిసిపి..డాక్టర్ వినీత్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ గచ్చిబౌలి పోలీసు, ఈగిల్ తెలంగాణ బృందం సంయుక్తంగా కొండాపూర్‌లోని రాజేశ్వరి నిలయం సర్వీస్ అపార్ట్మెంట్‌పై దాడి చేసి ఇద్దరు డ్రగ్ పేడ్లర్లు, ఒకరు ట్రాన్స్‌పోర్టర్, ముగ్గురు వినియోగదారులను అరెస్ట్ చేశారు. ఈ దాడిలో 20 గ్రాముల కొకైన్, 20 గ్రాముల ఎక్టసీ గోలీలు (8), 3 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వారిలో తేజా (కింగ్‌పిన్), విక్రం (పౌల్ట్రీ వ్యాపారి), నీలిమ (గృహిణి), చంద్రన్ (విద్యార్థి, ట్రాన్స్‌పోర్టర్), పురుషోత్తం రెడ్డి (వైన్స్ వ్యాపారి), భార్గవ్ (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) ఉన్నారు. ప్రధాన సరఫరాదారు రాహుల్, సోను, బెంగళూరు పరారీలో ఉన్నాడు. పోలీసులు తెలిపారు వీరు మత్తుపదార్థాలను బెంగళూరు నుంచి తెప్పించి కొండాపూర్‌లోని సర్వీస్ అపార్ట్మెంట్‌లో వినియోగించే వారని. తేజా ప్రధానంగా డబ్బు సేకరించి రాహుల్‌కు పంపేవాడు. ఈ సందర్భంగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ.. యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రు లు తమ పిల్లలపై కన్నేయాల ని పోలీసులు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి టోల్‌ఫ్రీ నెంబర్ 1908, వాట్సాప్ 8712671111 అందుబాటులో ఉన్నాయి.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని

# తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత



నిర్మల్ : లోకల్ గైడ్ : కుబీర్ మండలంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సోమవారం కుబీర్ మండల తహసీల్దార్ శివరాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఎన్నో సంవత్సరాలనుండి వివిధ పత్రికలో పనిచేస్తున్న వారు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుందని.అద్దె భవనాలలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి ఇంటి స్థలాలు,పక్క ఇండ్లు నిర్మించేలా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలోజర్నలిస్టులు గఫూరోద్దీన్,విఠల్,రవికుమార్, మోహినొద్దీన్ తదితరులు ఉన్నారు

# ప్రజావాణితో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం



గద్వాల, లోకల్ గైడ్ :ప్రజావాణిలో దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 72 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి అనంతరం చేనేత పెన్షన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు అందించే విధంగా పోస్టల్ శాఖ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని అమలు చేస్తూ, ఈరోజు బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, సబ్ పోస్టుమాస్టర్ల 84 మందికి బయోమెట్రిక్ పరికరాలు, స్మార్ట్‌ఫోన్లు కలెక్టర్ అందజేశారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ఎలాంటి అవాంతరాలు లేకుండా చేనేత పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో ఉన్న అన్ని వినాయక మండపాల దగ్గర డస్ట్ మరియు పారిశుద్ధ్యం ఏర్పాటు చేయాలి

వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి




వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: వికారాబాద్ మున్సిపల్ పట్టణంలో వార్డులో ఉన్నటువంటి అన్ని వినాయక మండపాల దగ్గర వర్షాల కారణంగా గుంతలు, మరియు బురదమయంగా మారి వినాయకుడిని దర్శించుకోవడానికి మండపాల దగ్గరికి వచ్చే భక్తులకు ఇబ్బందిగా ఉంటాదిలికావున మున్సిపల్ పరిధిలోని అన్ని మండపాల దగ్గర పారిశుద్ధ్య పాటించగలరని మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం అందజేసిన వికారాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డిఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్,పట్టణ నాయకులు గిరీష్ కొటారి, కిషోర్,బుజ్జి ,సత్యనారాయణ,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న..కంజర్ల కృష్ణమూర్తి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీసీ ఉద్యమ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇందిరా పార్క్‌లో స్థానిక సంస్థలలో 42 శాతం శాతం రిజర్వేషన్లు సాధించాలనే లక్ష్యంతో బీసీ సత్యాగ్రహ దీక్ష విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా స్థానిక సంస్థలలో బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీక్షలో ఆర్.కృష్ణయ్య, జాతీయ ఉపాధ్యక్షులు సత్యం, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనా చారి, తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు నియోజకవర్గం సీనియర్ బీజేపీ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, మల్లేపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి కృష్ణమూర్తి, బీసీ సంఘాల కార్యకర్తలు, పెద్దఎత్తున బీసీ సమాజం, అలాగే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేశారు.

# ఏటిసి సెంటర్స్ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- పది పూర్తి అయినా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.
- తాండూర్ ఎంఈఓ వెంకటయ్య వెల్లడి.




లోకల్ గైడ్/తాండూర్: ఏటీసీ సెంటర్స్ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తాండూర్ ఎంఈఓ వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం తాండూర్ లో నూతనంగా ఏర్పాటు అయినా ఏటీసీ సెంటర్ ను ఆయన సందర్శించారు. వీరితో పాటు తాండూర్ నియోజకవర్గ పరిధిలో గల ఎంఈఓలు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్, ప్రైవేట్ విద్య సంస్థల ఉపాధ్యాయులు, పలువురు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మంగా ఐటీఐలను ఏటీసీలుగా మార్చి ప్రస్తుతం ఉన్న టేక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ఉపమెగపడే విధంగా నూతన కోర్సులను రూపొందించడం సంతోషకరమైన విషయామని అన్నారు.దానికి అనుగుణంగా మన తాండూర్ నియోజకవర్గలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషితో తాండూర్ ఏటీసి సెంటర్ లో కూడ ఆరు కోర్సులో 172సీట్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.ఈ నెల 28 వరకు విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని ఈ సువర్ణ అవకాశన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయన్న ఏటీసీ ప్రిన్సిపాల్, తాండూర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మళ్ళినాతప్ప,బషీరాబాద్ ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి, పెద్దేముల్ ప్రిన్సిపాల్ నర్సింహులు, ఎంఈఓలు నర్సింగ్ రావు,రమేష్,రాములులతో పాటు పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా లెప్రసీ కాలనీలో అన్నదానం

కంచర్ల యువసేన ఉపాధ్యక్షులు

జనపాల గణేష్ ఆధ్వర్యంలో నోటు పెన్నులు,ప్యాడుల పంపిణీ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ). నల్గొండ జిల్లా కేంద్రంలోని సోమవారం నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా 10వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బానోతు రవీందర్ జనపాల గణేష్ 7వ వార్డ్ కౌన్సిలర్ మారగోని భవాని గణేశ్ లు లే ప్రసి కాలనీలోని రోగులకు , కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో అంబికా సిస్టర్, ప్రకాష్, సాయి గౌడ్, బాలకిషోర్, అభి, రాజ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ ప్రతిష్టకు కృషి..

స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా

రెపరెపలాడాలి.. ఐక్యత తోనే అభివృద్ధి సాధ్యం..

పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు,

ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు..



పెద్దపల్లి ఆగస్టు: 25 , (లోకల్ గైడ్)పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గార్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్న కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఒక్కొక్క వర్షపు బొట్టును ఒడిసిపట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కడెం చెరువుల ద్వారా ప్రజలకు రైతులకు త్రాగు సాగునీరు అందిస్తుంటే అవగాహన లేని మాజీ మంత్రి హరీష్ రావు కాలేశ్వరం మోటార్లను స్టార్ట్ చేస్తామంటూ మాట్లాడుతున్నారని అన్నారు. ఒక్కో బి ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి అధికారం కోల్పోయిన అనంతరం మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతుల వని ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మెల్సీ ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ..తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా తెలంగాణ సాధన కోసం కృషి చేశానని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగాలని గతంలో బిఆర్ఎస్ పార్టీతో పని చేశానని తిరిగి అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులు తమ సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించారు. తప్ప అభివృద్ధిని విమర్శించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలతో తాను అనేక సందర్భాలలో చర్చించారని రాహుల్ గాంధీ టీమ్ మెంబర్గా ఉండి పార్టీ ప్రతిష్టకు కృషి చేశానని పేర్కొన్నారు.. పెద్దల సభలు ఉన్న ప్రజా ప్రతినిధులు రాష్ట్రాల లో ప్రభుత్వాలు అభివృద్ధి చేపడుతుంటే సహకరించాలి తప్ప అడ్డుకోకూడదని బిజెపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను పెండింగ్ బిల్లులను ప్రస్తుతం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాను పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారితో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యతానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులుగా గెలిపించే విధంగా తోడ్పడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు.

# రోగుల ఆరోగ్యానికి బాసటగా సర్కార్ దావఖాన

**మెరుగైన సేవలు అందిస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్యులు**



**త్వరలో 100 బెడ్లు మంజూరు చేయనున్న కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): ప్రైవేట్ హాస్పిటలకు దీటుగా కొత్తగూడెం ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. సీజనల్ గా వచ్చే వైరల్ విష జ్వరాలు వ్యాప్తి చెంది జిల్లా నుంచి సుమారుగా ప్రస్తుతం ఓపి పేషెంట్లు 2000 మంది దాకా వైద్య సేవలు అనుకుంటున్నారు. ఇది కాకుండా అడ్మిట్ పేషెంట్లు సుమారుగా రోజుకు 30 నుంచి 40 మంది అడ్మిట్ అవుతున్నారు. హాస్పిటల్ లో 100 బెడ్లు ఉండగా, అది కూడా రోగులకు సరిపోవటం లేదు. నూతనంగా హాస్పిటల్లో పార్టీషన్ గదులు వైద్యుల కోసం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రోగుల పరిస్థితి చూసి మరో 100 బెడ్స్ త్వరలోనే మంజూరు చేయనున్నారు. డయాలసిస్ పేషెంట్ల కోసం ప్రత్యేకగా వైద్య సేవలు అందిస్తున్నారు. రోగుల ఆరోగ్యానికి బాసటగా ప్రభుత్వ వైద్యులు నిలుస్తున్నారు.మందుల కొరత ఉన్న సమకూరుస్తున్నాం : ఆర్ఎంఓ డాక్టర్ టి.రమేష్ సిడిఎస్ నుంచి మందులు వస్తున్న రోగుల సంఖ్య పెరగడంతో సరిపడా మందులు సప్లై కాకపోవడంతో హాస్పిటల్ నిధులనుంచి ప్రైవేట్ గా మందులు అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా రోగులకు వైద్యులు సేవలు అందిస్తున్నాం.



## సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు ::
# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ఆగస్టు 25:- (లోకల్ గైడ్)చేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నామని అన్నారు.జిల్లాలోని నాలుగు మండలాలలో (మంథని, జూలపల్లి, రామగిరి మరియు సుల్తానాబాద్) 44 గ్రామాలలో గల 6921 మంది పింఛను దారులకు సులభముగా పింఛన్లు పంపిణి చేయుటకు ఈ యంత్రాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## బాధితుల పిర్యాదులపై
## తక్షణ చర్యలు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్ ).ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : ప్రజల నుంచి వచ్చే ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి శనివారంలోగా వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 92 అర్జీలు వచ్చాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని , అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన
## "ఏ కన్ను చూడదన" సినిమా (చిత్రం) చిత్ర యూనిట్



గద్వాల, లోకల్ గైడ్:ఏ కన్ను చూడదన చిత్రం యూనిట్ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సినిమా ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. సెప్టెంబర్ 1 న చిత్రం ప్రారంభం అవుతుందన్నారు.ఈ సందర్భంగా ( సినిమా ) ప్రారంభిత్సవానికి రావాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, షుకుర్, నాయకులు చంద్రశేఖర్, రామాంజ నేయులు, నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూప్లా నాయక్, చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నిరుపేద విద్యార్థులకు బ్యాగుల పంపిణి చేసిన ఎస్సై రమణారెడ్డి



కొత్తగూడెం(లోకల్ గైడ్ ప్రతినిధి):నిస్వార్థ సేవే ఏకైక లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై రమణారెడ్డి అన్నారు. రూప్లా నాయక్ ఆధ్వర్యంలో




చేతన ఫౌండేషన్ సహకారంతో లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ఎంపీయుపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా బ్యాగులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతోపాటు సేవా భావాన్ని చాటాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, గ్రామస్తులు మాధవరావు, కిషన్, వెంకన్న, బిక్కులాల్, శోభ, కవిత, విద్యార్థుల తల్లితండ్రులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి - జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (74) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ 38, ఇతర శాఖలకు 36, మొత్తం 74 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి హితమే పండగల పరమార్థం

-మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నా రు. జిహెచ్ఎంసి, మున్సి పాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేటులో మట్టి గణపతుల పంపిణి




కామారెడ్డి,లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు బీసీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో మట్టి గణపతుల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై, మట్టి గణపతులను అధికారులకు, ప్రజలకు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల కంటే మట్టి గణపతుల వినియోగం సమాజానికి మేలు చేస్తుందని అన్నారు . ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయకులను నీటి వనరులలో నిమజ్జనం చేసినప్పుడు నీరు కలుషితమై నివసించే ప్రాణులకు ప్రాణహాని కల్గుతుందని అన్నారు . ఆ నీటిని ఉపయోగించే మనుషులు, పశువుల ఆరోగ్యంపై కూడా దుష్ఫలితాలను కలగ చేస్తుంది . కాబట్టి "వినాయక చవితి" సందర్భంగా అందరూ మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, టీఎన్జీవో అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి రఫీక్, డీఆర్డీఏ పిడి , ఏ వో కలెక్టరేట్, జిల్లా బిసి సంక్షేమ సహాయాధికారి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు
## ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల




నిర్మల్ : లోకల్ గైడ్ :రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతి,సహోదర వాతావరణంలో నిర్వహించబడేలా ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నిర్మల్ పట్టణ హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు వారికున్న అభ్యర్థనలను,సమస్యలను శోభాయాత్ర రోజు తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి ఎస్పీకి విన్నవించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ పండగ మొదలుకొని,వినాయక విగ్రహాల నిమజ్జనం వరకు చాలా క్రమబద్ధంగా, శాస్రోత్తకంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, పోలీసులు నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలియజేశారు.ప్రతీ ఒక్కరు సహకరించి ఉత్సవాలను ఆనందభరితంగా, శాంతి భద్రతలతో నిర్వహించాలి. ప్రజల సహకారంతోనే పోలీసు విభాగం అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతుందని తెలిపారు.ఉత్సవాల సందర్భంగా ఎటువంటి మత పరమైన విభేదాలు లేకుండా సహోదర వాతావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో ప్రజావాణికి 102 ఫిర్యాదులు





నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాదు లో ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ , వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి .వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కడియాల కుంట తండకు తీరనున్న కరెంటు కష్టాలు

గత కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్న తండా ప్రజలు

మాజీ సర్పంచి బుజ్జి రాజు నాయక్ చొరవతో తీరనున్న కష్టాలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ నియోజకవర్గం లోని ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండాలో గత కొన్ని రోజులుగా వెంటాడుతున్న కరెంటు కష్టాలు నేటితో తీరనున్నాయి. కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజి రాజు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని కరెంటు వైర్లను పునరుద్ధరించడం జరిగింది. తండాలో ఉన్న కరెంటు బుడ్లను వేరువేరు చేస్తూ లైన్లను పునరుద్ధరించడం జరిగింది. దీంతో కరెంటు కష్టాలు నేటితో తీరుతున్నాయని తండావాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కరెంటు సిబ్బందితోపాటు తాండ మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ తావ్సింగ్ రెడ్యా నాయక్, సేవ్య, బొక్కో ,శంకర్,రమేష్ రాథోడ్ ,మోహన్, పిర్య తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్ల పంపిణీకి కొత్తగా మొబైల్స్ మంత్ర



కామారెడ్డి,లోకల్ గైడ్ :జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ కి కొత్త మొబైల్స్ మంత్ర ఫింగర్ప్రింట్ డివైస్ అండ్ స్క్రీన్ గార్డ్ అడాప్టర్ పంచ్ అండ్ కేబుల్ పూర్తి సెట్స్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పంపిణీ చేశారు . మొత్తము 211 సెట్స్ జిల్లాకు రావడం జరిగింది ఈ మొబైల్స్ ఉపయోగించి ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా పెన్షన్ పంపిణీ అనేది చేయడం జరుగుతుంది . అదేవిధంగా ఎవరికైనా ఫేస్ రికగ్నైజేషన్ రానియెడల మంత్ర డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటి ద్వారా పెన్షన్ పంపిణీ నేరుగా లబ్ధిదారులకు చేరుతుందని అన్నారు . అంతేకాకుండా చాలా తక్కువ సమయంలో ఎక్కువ పెన్షన్లు పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎవరి పెన్షన్ వారే నేరుగా వచ్చి తీసుకొనడానికి ఒక మంచి సదవకాశం ను రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అందరికీ కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అడిషన్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, టీజీ ఆన్లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్, డిపిఎం పెన్షన్స్ శోభా రాణి హాజరైనారు.

## మీసేవ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తే చర్యలు, అదనపు కలెక్టర్ పి అమరేందర్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా జిల్లాలో జిల్లా ఏర్పడ్డప్పటినుండి ఇప్పటివరకు అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయిన 56 మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ పి అమరేందర్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని 128 మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...... పారదర్శకంగా పని చేయాల్సిన మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి రైతులు, ప్రజలు, విద్యార్థుల నుంచి అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా ఆవిర్భాషించినప్పటి నుండి నిబంధనలకు విరుద్ధంగా 56 మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతున్న ట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొ న్నారు. కొన్ని కేంద్రాలు తప్పుడు ధ్రువ పత్రాలను సమర్పించి అధికవ సూళ్లకు పాల్పడుతున్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. మీసేవ కేంద్రాలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్య లు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.జిల్లాలో 26 ఆధార్ కేంద్రాలు ఉన్నాయని, మరిన్ని ఆధార్ కేంద్రాలు నెలకొల్పేందుకు మీసేవల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు తెలిపారు.ఎక్కడైనా తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఈ డిస్టిక్ మేనేజరు నరేష్, మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లో డీజేలు పెట్టొద్దు

- బ్యాండ్ మేళం,భజన బృందాలతో ఉత్సవాలు జరుపుకోవాలని.

- నిమజ్జనం రోజు ఫిట్నెస్ ఉన్న వాహనాలు మాత్రమే వాడుకోవాలి.

- గణేష్ మండప నిర్వాహకులకు రూరల్ సీఐ రఘురామ్ కీలక సూచనలు.



లోకల్ గైడ్ బంట్వారం : ఈనెల 27వ తేదీ నుంచి జరుపుకునే గణేష్ ఉత్సవాలు,నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల నేపథ్యంలో, ఎట్టి పరిస్థితిలో డీజేలు పెట్టొద్దు అని బంట్వారం ఎస్సై విమల తెలిపారు. సోమవారం బంట్వారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ రఘురామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రఘురామ్, పలువురు మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా పండగలను నిర్వహించుకోవాలని సూచించారు.ముఖ్యంగా రోడ్లకు అడ్డంగా మండపాలు నిర్మించి, రాకపోకలకు ఇబ్బందులు కలిగించొద్దని అన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రతిష్టించబోయే వినాయక మండపాల యొక్క పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమర్పించాలని సూచించారు.మండపాల వద్ద మద్యం సేవించడం, అధిక సౌండ్ పెట్టడం, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్, అగ్ని ప్రమాదాలు, జరగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా వినాయక నిమజ్జనం చివరి రోజు ఫిట్నెస్ ఉన్న వాహనాలను మాత్రమే నిమజ్జనానికి ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా మతపరమైన ప్రదేశాల వద్ద జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు ఉంచకూడదని స్పష్టం చేశారు. నిమజ్జనం రోజు డీజేలు కాకుండా, భజన బృందాలతో భజన కీర్తనలు పాడుతూ నిమర్జనం ఊరేగింపు చేయాలని స్పష్టీకరించారు. ప్రాముఖ్యంగా నిమజ్జనం చేసే ప్రదేశంలోకి మద్యం సేవించిన వారు వెళ్ళొద్దని, అదేవిధంగా నిస్సహాయకులు, అందులు, చిన్నారులు, వృద్ధులు అట్టి ప్రదేశంలో పాల్గొనదని హెచ్చరించారు.ఇందుకు సంబంధించి మండపాల నిర్వాహకులు ముందస్తూ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రఘురామ్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విమల, పోలీస్ సిబ్బంది, మండలంలోని ఆయా గ్రామాల మండప నిర్వాహకులు, యువకులు, ప్రజా ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం మర్పల్లి మండల కేంద్రంలో రైతులు ధర్నా

- ఉన్నత అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం

- బిజెపితో రైతులకు భరోసా బిజెపి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:మర్పల్లి మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం ధర్నాకు దిగిన రైతులు రైతులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉన్నత అధికారులతో మాట్లాడి రైతులకు కొద్దికొద్దిగా అయినా సరే అందరికీ ఇవ్వాలని బిజెపి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణలో యూరియా కొరత రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గంటల తరబడి క్యూలో నిలబడడం వల్ల సమయం వృధా శ్రమ వృధా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు సకాలంలో యూరియా అందకపోతే పంటల దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని కొన్నిచోట్ల ప్రవేట్ వ్యాపారస్తులు యూరియాను అధిక ధరలతో అమ్ముతున్నారని ఆరోపణ మెండుగా వినిపిస్తున్నాయి యూరియా లేకపోవడంతో రైతులు ఖరీదైన ఎరువులు కొనుగోలు చేయవలసి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మర్పల్లి మండల్ జనరల్ సెక్రెటరీ మధుకర్, సంతోష్ రెడ్డి శ్రీశైలం గోపాల్ నగేష్ బిజెపి కార్యకర్తలు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కనగల్ మండలంలో బిజెపి నిరసన ర్యాలీ ఎమ్మార్వో వినతి.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి .

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి.

బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస గౌడ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ).బిజెపి కనగల్లు మండలం అధ్యక్షులు పర్సనబోయిన బిక్షం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.కనగల్ మండలంలో నిర్వహించిన, నిరసన ర్యాలీకి, ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.రోడ్ల సమస్యలపై, కనగల్ మండలంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలని, అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని,మండలంలోని అన్ని గ్రామాల లింక్ రోడ్లను , మట్టి రోడ్లను బి . టి.రోడ్లు చేయాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జి ఎడవెల్లి గ్రామం నుండి కనగల్ తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ నినాదాలతో కనగల్ మండలంలోని తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి ,జిల్లా ఆఫీస్ కార్యదర్శి గిశెట్టి భద్రమ్మ , మండల కన్వీనర్ పిండి పాపిరెడ్డిగారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులకరం బిక్షం , మండల ప్రధాన కార్యదర్శులు నీలకంఠం వెంకన్న ,దాసరి వెంకన్న , పంతంగి సైదులు గౌడ్ ,మండల పదాధికారులు జక్కల నవీన్ , పాలకూరి సరిత , భైరగోని శేఖర్ ,పాశం నాగేందర్ , ఎస్ సి మోర్చా అధ్యక్షులు ఆదిమళ్ల దేవేందర్ , బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కానుగు గోపి ,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తీరాందాసు కనకయ్య , కిసానమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాలే వెంకట్ రెడ్డి , కిసాన్ మోర్చా నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ బిక్షమా చారి ,సైదులు ,భూతు అధ్యక్షులు కట్ట హరిబాబు , పర్సనబోయిన స్వామి నాగరాజు , జిల్లా సంజీవ , సింగం నాగరాజు ,మాధగోని నరేందర్ , కట్ట రవి ,పులకరం హరిబాబు , చింతల శంకర్ ,కట్ట శ్రీను , కట్ట కుమార్ , బంటు ఆంజనేయులు , తిరుమలేష్ , సముద్రాల మల్లేష్ , మాధవన్ ఏడుకొండలు , సైదులు , బొమ్మ కంటి సైదులు ,యాదగిరి ,శంకర్ , ఈశ్వర్, బక్క లింగయ్య, పగిళ్ల రాములు, దాసరి సాయిలు, కోటేశ్వరి, సరిత, రజిత, లక్ష్మి, సుజాత, మౌనిక, బిజెపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరు పాల్గొన్నారు..

## అనంతగిరి పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్ సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్ర జూపల్లి కృష్ణారావు



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:వికారాబాద్ జిల్లా కు మంత్రి గారు చేరుకున్నందున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అనంతగిరి హరిత రిసార్ట్స్ మరియు అనంతగిరి వ్యూ టవర్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,హరిత హోటల్ ను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పరిగణిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు అప్పగించినట్లు తెలిపారు. ప్రైవేట్ రిసార్ట్స్ అందించే సౌకర్యాలకు ఏమాత్రం తగ్గకుండా హరిత హోటల్ ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే టూరిస్టులకు సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని , హ్యాండ్ ఓవర్ చేసి వచ్చే టూరిస్ట్ లకు మంచి ఆహారం, అత్యాదునిక సౌకర్యాలను కల్పించాలని ,యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా హరిత హోటల్ ను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారుఈ అభివృద్ధి ద్వారా వికారాబాద్ మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం తో పాటు, ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చే విధంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, హరితహోటల్ ను అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పర్యాటక దృష్టిలో వికారాబాద్‌కి ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని, అనంతగిరి పర్వతాల అందాలు, హరిత రిసార్ట్స్ సౌకర్యాలు, వ్యూ టవర్ కు ఆకర్షితులవుతారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ టూరిజం ఈ డి ఉపేందర్ రెడ్డి,డి ఇ హనుమంత్ రెడ్డి,కాంట్రాక్టర్ ప్రసాద్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి జన్మ దిన వేడుకలు



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 25(లోకల్ గైడ్):నవాబు పేట్ మండలం పరిధిలో చౌడూరు గ్రామానికి చెందిన బుచ్చిలింగం త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలో భాగంగా తొమ్మిది రోజులు పూజలు చేసి అనంతరం కొల్లూరు గ్రామంలో ఊరేగింపు చేశారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి, రవి, తిరుమలేష్,భాస్కర్,దాసు, మల్లప్ప, ఆంజనేయులు,నాగ్య నాయక్,ఎస్బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి, ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రౌడీ షీటర్లకి, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ ,

2 లక్షల . రూ జరిమానా తో బైండోవర్ కేసులునల్లగొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ).నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ డిఎస్పీ కె శివరాం రెడ్డి సూచనల మేరకు నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పలు రకాల నేరాలు చేసి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీట్లు నమోదు చేయబడిన 20 మంది వ్యక్తులను, పాత నేరస్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కౌన్సెలింగ్ లో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేసి, పి.డి యాక్ట్ లు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. గత నేర ప్రవృత్తిని వదిలేసి సమాజ హితంగా బతకాలని సూచించారు. పట్టణంలో సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగేలా, సామాన్య ప్రజలను బెదిరించినట్లుగా ఎటువంటి సమాచారం తెలిసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో సెక్టార్ ఎస్సైలు సతీష్, సైదులు, సిబ్బంది షకీల్, రబ్బాని, సైదులు, శ్రీకాంత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిలరీని తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

రాష్ట్ర పర్యటక ఎక్సైంజ్ సంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




పూడూరు /వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ తెలంగాణ:పూడూరు /వికారాబాద్ జిల్లా మండలం కంకల్ గ్రామంలో బృందావనం స్పిరిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిస్టిలరీస్ ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారము తనిఖీ చేశారు. హోల్డింగ్ ట్యాంక్స్, బ్లెండింగ్ యూనిట్, బాటిల్ ఫిల్లింగ్, సీసీ కెమెరాలు లు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం ను క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం తయారీ, ఉత్పత్తి, సరఫరా, లేబ్లింగ్, మద్యం తయారీకి చెందిన ముడి సరుకు, ఇతర సాంకేతికపరమైన తదితర అంశాలపై పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.మద్యం తయారీ, విక్రయాల్లో ప్రభుత్వ నియమావళిని కచ్చితంగా పాటించాలని, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా మద్యం తయ్యారీ చేస్తున్నరా లేదా అనే విషయాలు ఆరా తీసేందుకే కంపెనీలో ఆకస్మిక తనిఖీలు చేశామని రికార్డులు కూడా పరిశీలించామని అన్నారు. డిస్టిలరీలు, బేవరేజ్ లో లిక్కర్ తయారీకి ముడి సరుకు దగ్గర నుంచి బాటిల్ బయట వచ్చే వరకు అబ్కారీ శాఖ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది? మద్యాన్ని భర్తీ చేసే క్రమంలో లేబ్లింగ్ ఎలా చేస్తున్నారు? ముడి సరుకు, ఉత్పత్తి అవుతున్న మద్యం, అక్కడ నుంచి డిపోలకు సరఫరా అవుతున్న లిక్కర్ రికార్డులను పరిశీలించినట్లు వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్,అసిస్టెంట్ కమీషనర్ డి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీ పై పవర్ స్ప్రేయర్ పంపులు

కామారెడ్డి , లోకల్ గైడ్ : వ్యవసాయ రంగం యాంత్రికరణలో భాగంగా రైతులకు పంపిణి నిమితం సబ్సిడీ పై స్ప్రె పంపులు మంజూరు అయినట్లు జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి తెలిపారు . సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ స్మం -2025 లో భాగంగా కామారెడ్డి జిల్లాకు బ్యాటరీ ఫుట్ మాన్యువల్లి ఆపరేటెడ్ 4041 , పవర్ స్ప్రేయర్ పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్ లు 606, రోటవేటర్ 260, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 64, డిస్క్ హారో కల్టివేటర్ ఎంబి ప్లావ్ కేజీ వీల్స్ అండ్ రోటోపడ్లర్ 286, బండ్ ఫార్మర్ 15 మంజూరూ అయినట్లు తెలిపారు. చిన్న సన్న కారు రైతులు మహిళలు ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ చొప్పున ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ చొప్పున వీటిని మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు, ఆసక్తి ఉన్న రైతులు అప్లికేషన్ ఫామ్ తో పాటు రెండు ఫోటోలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ స్థానిక రైతు వేదికల్లో గాని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గాని సెప్టెంబర్ 6లోపు అప్లై చేసుకోవాలని సూచించారు.

## కేబుల్ తీగలు తొలిగించారు.. సరే మరి తీసేది ఎవరు..?

బిఆర్ఎస్ నాయకుల ఆరోపణ



లోకల్ గైడ్, గండిపేట్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు ఇంటర్నెట్ కేబుల్ వైర్లను తొలగిస్తున్నారు సరే... మరి వాటిని తీసేది ఎవరు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల, లేదా కేబుల్ అసోసియేషన్ సిబ్బంది తీస్తారా.... అనేది స్పష్టత ఇవ్వాలని సోమవారం బిఆర్ఎస్ నాయకులు మణికొండ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల మున్సిపాలిటీ పరిధిలో అక్కరకు రాని కేబుల్ వైర్లను అధికారుల అనుమతితో విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించారు ఇది వాస్తవమే కానీ విద్యుత్ స్తంభాలకు తొలగించిన తీగలను ఇక్కడ పడితే అక్కడనే ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు ఎదుర్కొంటున్నారని బి ఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రతి కాలనీలోని చిన్న పెద్ద రోడ్డు లన్ని వాహనాదారులకు,



పాదాచారులకు, వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు నాయకులు ఆరోపించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే కేబుల్ వైర్లు తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రమాదాలు జరిగితేనే పరిష్కరిస్తారా ... అని ప్రభుత్వాన్ని బి ఆర్ ఎస్ నాయకులు ప్రశ్నించారు. విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లు తొలగించిన తీగలను వెంటనే సంబంధిత అధికారులను స్పందించి చర్యలు తీసుకోవాలని బి ఆర్ఎస్ నాయకులు అధికారులు కోరారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సంఘం శ్రీకాంత్,సుమన్, కందాడ ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు గుట్టమీద నరేందర్, శ్రీధర్, భాను చందర్, సుమనళిని, తిరుపతి, హుస్సేన్, శ్రీనివాస్, గోపి, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జెన్



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్ తెలంగాణ: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకల




పెద్ద వంగర (లోకల్ గైడ్)లైన్స్ క్లబ్ పెద్దవంగర చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ ఎదునూరి సిరి శ్రీనివాస్ పుత్రిక ఏదునూరి సిరి జన్మదినాన్ని పురస్కరించుకొని చిట్యాల గ్రామంలో గట్ల లక్ష్మీనారాయణ ఇంటి ఆవరణలో గల గోపూజ నిర్వహించి గోవు కు నెల రోజులకు కావలసిన పశుగ్రాసం అందించడం జరిగింది.లయన్స్ క్లబ్ పెద్ద వంగర ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ పెద్ద వంగర అధ్యక్షుడు మల్లికార్జున చారి మాట్లాడుతూ పవిత్రమైన గోమాతకు దాతృత్వం చూపడం ఎంతో పుణ్యమని ప్రతి వ్యక్తి తన పుట్టినరోజు ఏదో ఒక మంచి కార్యక్రమం నిర్వహించాలని లైన్స్ క్లబ్ లో పుట్టినరోజు, మ్యారేజ్ రోజున,లయన్స్ క్లబ్ ప్రతినిధులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని అందులో భాగంగా సిరి పుట్టినరోజు సందర్భంగా గోమాతను పూజించి గోమాతకు కావలసిన దానను అందజేసినందుకు సిరి ని అభినందించినారు.పెద్దవంగర మండలంలో లయన్ సేవలు విస్తృత పరచడం జరుగుతుందని ప్రతి సభ్యుడు ప్రతి సభ్యుని పుట్టినరోజు నాడు గొప్ప గొప్ప సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ విధంగా సమాజంలో నిస్సాయ స్థితిలో ఉన్న వారికి సేవలు నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ ఏదినూరి సిరి శ్రీనివాస్,ప్రధాన కార్యాదర్శి రాపోలు శ్రీనివాస్, ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, గోపాల్, లక్ష్మీనారాయణ గట్ల,తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు మెమొరాండం ఇచ్చిన బిజెపి పట్టణ అధ్యక్షులు




జనగామ టౌన్( లోకల్ గ్రేడ్ ):-జనగామ పట్టణ బీజేపీ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు మెమోరండం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో త్రాగునీరు కోసం పైపులైను వేసినప్పటికీ నీరు మురికిగా రావడం వల్ల ఉపయోగం లేకుండా పోతుంది. ఇప్పటివరకు వాటర్ ప్లాంట్ మీద ఆధారపడడం ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది గుంతలమయమైనా రోడ్లు, మురికి కాలువలు, దోమల సమస్య చెత్త సేకరణలో ఆలస్యం, చాలా వీధిలో లైట్లు పనిచేయకపోవడం రాత్రి పూట ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నవి. అదేవిధంగా కోతుల బెడద వీధి కుక్కల బెడద విపరీతంగా ఉన్నది చిన్నపిల్లలు బయట ఆడుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. మొబైల్ కేబుల్ ఇష్టానుసారంగా గుంతలు తీయడం వలన పాదాచార్లకు టు వీలర్స్ బైక్ లకు ఇబ్బందిగా ఉంది. జనగామ మున్సిపల్ పరిధిలో చాలా ప్రాంతాలలో అనేక సమస్యలు ఉన్నందున తక్షణమే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేసారు. బీజేపీ నాయకులు సిటీ జనరల్ సెక్రెటరీ పెద్దోజు జగదీష్, తోకల హరీష్ పట్టణ ఉప అధ్యక్షులు బింగి రమేష్ ఓబీసీ జిల్లా నాయకులు కాసుల శ్రీనివాస్ ఏనుగుర్ల భాస్కర్, బీజేవైఎం నాయకులు రాఫతర్ సింగ్, రాజు మొదలగువారు పాల్గొన్నారు.

## యూరియా కొరతను తీర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వేదికను ముట్టడించిన బీఆర్ఎస్ పార్టీ



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అశ్వారావుపేట రైతు వేదికను ముట్టడించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, జల్లిపల్లి శ్రీరామమూర్తి లు మాట్లాడుతూ 6 గ్యారంటీల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతాంగాన్ని ముప్పు తిప్పలు పెడుతూ రైతుల ఉసురు పోసుకుంటుందని, 6 గ్యారంటీల అమలు ఏమో కానీ రైతాంగానికి సరిపడా ఎరువులు కూడా అందించలేని దుస్థితి ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని, గత బి ఆర్ ఎస్ పాలనలో రైతే రాజుగా తెలంగాణ రాష్ట్రం వర్ధిల్లిందని, ఇప్పటి కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని విమర్శించారు. రైతులు ఎరువులు దొరకక పంట చేలల్లో పనిచేయాల్సిన రైతులు ఎరువుల గోదాముల వద్ద పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని, రైతు ప్రభుత్వం అని బాకాలు ఊదుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి సరిగడా ఎరువులు కూడా అందించలేని పరిస్థితిలో ఉన్నదని భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వారు రైతులకు పిలుపునిచ్చారు. భద్రాద్రి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలకు తక్షణమే సమృద్ధిగా యూరియా స్టాక్ సరఫరా చేయాలనీ, రైతులకు ఒక్కరికి 3 లేదా 4 బస్తాలు అని కాకుండా వారి అవసరానికి ఎంత యూరియా అవసరమో ఆ మొత్తాన్ని అందివ్వాలని, యూరియా పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి అవినీతి లేకుండా చేయడానికి ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని, యూరియా బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు నిజమైన ధరకు ఎరువులు అందేలా చూడాలని, యూరియా కొరత కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి కొరతలు రాకుండా ముందుగానే ప్రణాళికతో యూరియా నిల్వలు ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన ఎరువులు ఎక్కడ, ఎలా అందుబాటులో ఉంటాయో స్పష్టమైన సమాచారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు తప్పవని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరు పనింద్ర, మందపాటి రాజమోహన్ రెడ్డి, జుజ్జురపు వెంకన్న, సత్య వరపు సంపూర్ణ, వగ్గెల పూజ, సాధు జోష్నాబాయి, సంకా ప్రసాద్, నారం రాజశేఖర్, మోటూరి మోహన్, గొడవర్తి వెంకటేశ్వర్లు, చిప్పనపల్లి బజారయ్యా, జుజ్జారపు శ్రీరామమూర్తి, నక్క రాంబాబు, కరటూరు వెంకటేశ్వరావు, పానుగంటి లక్ష్మణరావు, సంగీత వీర్రాజు, సోనీ శివశంకర ప్రసాద్, ఆల నాగేశ్వరావు, శెట్టిపల్లి రఘురాం, చందా లక్ష్మీనర్సు మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# బి.పి మండల్ స్ఫూర్తితో రాజకీయ రిజర్వేషన్లు సాధిద్దాం

### బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఐక్య ఉద్యమాలతోనే బి.సి రాజ్యాధికారం, వేల ఏండ్లుగా భారతదేశ సమాజ అభివృద్ధి కోసం ఎనలేని సేవ చేసిన బి.సి ల హక్కులు, అధికారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని, మహానీయులు బి.పి మండల్ స్ఫూర్తితో పోరాడి రాజకీయ రిజర్వేషన్లు సాధించాలని బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి సందర్భంగా సామాజికన్యాయం - రాజకీయ పార్టీలు అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెటల్ లో సోమవారం ఇంటలెక్చువల్స్ ఫోరం ఆద్వర్యంలో మండల పరుశరాములు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమం మొదలు దేశంలో జరిగిన ఎన్నో ఉద్యమాల్లో బి.సి లు పాల్గొన్నారని, ఐక్య ఉద్యమాల ద్వారానే తెలంగాణ సాధ్యమైందని, పార్టీలకు, కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేసిన నాడే బి.సి లకు సామాజికన్యాయం జరుగుతుందని అన్నారు. బి.సి సమాజం నుండి ఎదిగిన వారు బి.సి హక్కుల కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేయాల్సిన అవసరముందని అన్నారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి మహాసేన రాష్ట్ర కో కన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి మాట్లాడుతూ బి.సి హక్కుల కోసం, నైతిక విలువలతో కూడిన పాలనతో పాటు ఎన్నో ఉద్యమాలు చేసిన బి.సి కమీషన్ బాధ్యులు బి.పి మండల్ బి.సి ల అభ్యున్నతి కోసం దేశమంతా పర్యటించి బి.సి లపై సమగ్ర నివేదికను అందించారని, ఆయన సూచించిన 40 అంశాల్లో ఒక్కటైన విద్య, ఉద్యోగాల్లో బి.సి రిజర్వేషన్లను అమలు చేయడం నేటికి పరిపూర్ణంగా జరగలేదని అన్నారు. మండల్ త్యాగనిరతిని ఆదర్శంగా తీసుకొని మండల్ నివేదిక అమలు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో బి.సి ల అభ్యున్నతికి, హక్కుల కోసం 340 ఆర్టికల్ పొందుపరచారని, ఆ ఆర్టికల్ ప్రకారం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగబద్ధమైన కమీషన్ వేసి, ఆ నివేదిక ద్వారా బి.సి ల అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికీ నేటికి ఆ ప్రక్రియ కొనసాగడం లేదని అన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ మొదలు కామారెడ్డి డిక్లరేషన్ వరకు ఆయా కమీషన్ లు సమర్పించిన నివేదికలను అమలుపరచకపోవడం పాలకుల దుర్మార్గానికి నిదర్శనమని అన్నారు. ఇంతవరకు ఉత్పత్తి శక్తిగా ఉన్న బి.సి శక్తిని రాజకీయ శక్తిగా మార్చి రాజ్యాధికారం చేపట్టిన నాడే బి.సి ల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ బి.సి లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే విషయంలో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎవరి ఆట వాళ్ళు ఆడుతున్నారని అన్నారు. 10 ఏండ్ల తన పాలనలో బి.సి లకు తీరని అన్యాయం చేసిన బిఆర్ఎస్ నేడు బి.సి ల కోసం మొసలి కన్నీరు కారుస్తుందని, కవిత లాంటి వాళ్ళను ముందు పెట్టి బి.సి లను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ముస్లిం బి.సి ల పేరుతో బి.సి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి ని తెలంగాణ బి.సి ప్రజలు ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. అట్టహాసంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి, సామాజికన్యాయమే మా పార్టీ ప్రధాన ఎజెండా అని చెపుతున్న కాంగ్రెస్ బి.సి రిజర్వేషన్ల విషయంలో తాత్సారం చేస్తుందని, కామారెడ్డి డిక్లరేషన్ లోని మిగతా విషయాల అమలు ఊసే లేదని అన్నారు. బి.సి రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలను ఓడిస్తామని బి సి నాయకత్వం ప్రకటిస్తేనే రాజకీయ పార్టీలు భయపడతారని అన్నారు.ఈ కార్యక్రమానికి బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి స్వాగతోపన్యాసం చేయగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ కుమార్, న్యాయవాదులు చిల్లా రాజేంద్రప్రసాద్, కొండబత్తుల రమేష్ బాబు, తీగల జీవన్ గౌడ్, ఎగ్గడి సుందర్ రామ్, రాచకొండ ప్రవీణ్ కుమార్, జన్ను పద్మ, జి ఆర్ శ్రీనివాస్, అడ్లూరి పద్మ, వివిధ సంఘాల నాయకులు సోమ రామమూర్తి, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, సాంబారి సమ్మారావు, చందా మల్లయ్య, తాడిశెట్టి క్రాంతికుమార్, చాపర్తి కుమార్ గాడ్గే, సతీష్, పద్మజాదేవి, తమ్మల శోభారాణి, తిరునగరి శేషు, సింగారపు అరుణ, తాడూరి మోహన్, వల్లాల జగన్, ఎర్రంగారి వీరన్ కుమార్, కొడెపాక దేవిక, సిద్ధిరాజు యాదవ్, గైనేని రాజన్, సారిక, మౌనిక తదితరులు పాల్గొని బి.పి మండల్ పూలు సమర్పించి నివాళులు అర్పించారు.

# సంతకం పెట్టాలంటే నాటుకోడి సమర్పించాల్సిందే?

**కన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి లీలలు?**

**ఇందిరమ్మ గృహం ముగ్గు పోస్తే రు.5000.లు డిమాండ్!**

**నాటుకోడి ఇస్తే ఏ పనైనా సులువే!**

**గ్రామ అభివృద్ధి జాడే లేదు!**




భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : సంతకం పెట్టాలంటే నాటుకోడి సమర్పించాల్సిందేనని హుకుం జారీ చేసిన విషయం మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామం లో బయటపడింది. కన్నాయిగూడెం గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శోభన్ బాబు సంతకం చేయాలంటే ముడుపులు సమర్పించుకోవాల్సిందేనని, ఆ ముడుపులు కూడా తనకు నచ్చిందే ఇవ్వాలని, అది కూడా పందెంకోడి పుంజు అయి ఉండాలని హుకుం జారీ చేసి మరీ అమాయక గిరిజనులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదివాసి గ్రామపంచాయతీ అయిన కన్నాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఐదు గ్రామాలు ఉండగా ఈ గ్రామాల్లో అమాయక ఆదివాసి గిరిజనులే ఎక్కువగా నివసిస్తున్నారు. చెన్నాపురం కాలనీ అనే వలస ఆదివాసీల గ్రామం కూడా ఉంది. గ్రామపంచాయతీ పరిధిలో నిత్యం ఏదో ఒక పని మీద గ్రామ కార్యదర్శి సంతకం అవసరమై ఉంటుంది. ఆ అవసరాన్ని ఆసరాగా చేసుకొని ఆ గ్రామ కార్యదర్శి ఒక్కో సంతకానికి ఒక్కో రేటు లాగా నిర్ణయించి గ్రామపంచాయతీ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళ్యాణ లక్ష్మి అప్లికేషన్లు ఆన్లైన్ చేయాలంటే గ్రామ కార్యదర్శి సంతకం తప్పనిసరి, అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఆధార్ కార్డులో అడ్రస్ మార్చుకోవాలంటే సంబంధిత దరఖాస్తుపై గ్రామ కార్యదర్శి సంతకం స్టాంపు తప్పనిసరి, ఇందిరమ్మ గృహాలు మంజూరు కావాలంటే కూడా కార్యదర్శి నిమిత్తం లేకుండా సాధ్యం కాదు. ఇలా అమాయక గిరిజనుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఆధార్ కార్డు అడ్రస్ మార్చడం కోసం సంతకం చేస్తే ఒక్కరికి 300 చొప్పున కుటుంబ సభ్యులు ఎంతమంది ఉంటే అంతమందికి 300 చొప్పున సమర్పించుకోవాల్సిందేనని, లేదంటే నాటు కోళ్ల పుంజులు, పందెం కోడి పుంజులు ఇవ్వాల్సిందేనని, కళ్యాణ లక్ష్మి అప్లికేషన్ పై సంతకం చేయాలంటే కూడా, డబ్బులు ఇవ్వటం, లేకుంటే నాటుకోడి పుంజులు ఇవ్వాల్సిందేనని గ్రామపంచాయతీలో అనేక మంది ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలన్నా గ్రామ కార్యదర్శి మెప్పించాల్సిందేనని, చివరికి గ్రామపంచాయతీ కార్మికులు జీతాల బిల్లులు చేయాలంటే కూడా సుమారు మూడు కేజీలున్నర పందెంకోడి పుంజును ఇవ్వాల్సిందేనని అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోస్తే రు.5000.లు ఇవ్వాలని, వెంటనే ఇవ్వలేకపోతే మొదటి బిల్లులో రు.5000.లు ఇవ్వాలని గ్రామ కార్యదర్శి స్వయంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఇందిరమ్మ బేస్మెంట్ బిల్లులు చేయాలంటే కూడా నాటుకోడి డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న సోడెం రాజమ్మ, కట్టి సింగరాజు, గంధం వెంకటేష్ లు జీతాలు చేయమని అడగగా గ్రామ కార్యదర్శి మూడు కేజీలున్నర పందెం కోడి పుంజును ఇస్తేనే జీతాలు చేస్తానని భీష్మించుకొని ఉండగా, చేసేదేమీ లేక ముగ్గురు కార్మికులు కూడా సుమారు 6 నుండి 7 వేల రూపాయల విలువచేసే పందెం కోడి పుంజును కార్యదర్శికి ఇచ్చిన తరువాతే జీతాలు చేశారని కార్మికులు ఆరోపిస్తున్నారు. సంధ్య అనే మహిళకు ఇందిరమ్మ గృహం మంజూరైనప్పటికీ గ్రామ పెద్దలు గ్రామానికి బంతి (కులంలో వేసే అపరాధ రుసుము) ఇస్తే కానీ ఇందిరమ్మ ఇల్లు రాదంటున్నారని గ్రామ కార్యదర్శి స్వయంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని, గ్రామ కులంలో సమస్య కూడా పంచాయతీ కార్యదర్శి ఆసరాగా ఉపయోగించుకొని ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చిట్టిబాబు అనే వ్యక్తి ఆధార్ కార్డులో అడ్రస్ మార్చుకోవడం కోసం సంతకం పెట్టమని అడగగా నాటుకోడి ఇస్తేనే సంతకం పెడతానంటే నాటుకోడిని సమర్పించామని, దరఖాస్తు తేడా వచ్చి మరల సంతకం చేయమంటే, మరొక నాటుకోడి ఇవ్వాలని డిమాండ్ చేస్తే మరల నాటుకోడి సమర్పించామని సదరు వ్యక్తి తెలియజేశారు. సున్నం హరీష్ అనే వ్యక్తి కళ్యాణ లక్ష్మి అప్లికేషన్ కు సంతకం చేయాలని గ్రామ కార్యదర్శి కోరగా పందెం కోడి పుంజు ఇస్తే కానీ సంతకం చేయనని పెండింగ్లో ఉంచగా సుమారు 10 వేల రూపాయలు విలువచేసే జాతి పుంజును అప్పగించానని మీడియా ముందు వాపోయారు. గోపన్న గూడెం గ్రామంలో కూడా ఇందిరమ్మ గృహానికి ముగ్గుపొస్తే రు.5000.లు రూపాయలు డిమాండ్ చేయగా ఇద్దరు లబ్ధిదారులు రు.3000.లు ఇచ్చినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజల ఏ సంక్షేమ ఫలాలను వారి దగ్గరికి చేర్చాలన్నా, డబ్బులు ఇవ్వడం కానీ, లేదంటే నాటు కోళ్లు అవి కూడా పందెంకోడి పుంజులు సమర్పించుకోవాల్సిందేనని అనేక మంది ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఐదు గ్రామాలలో కేవలం ముగ్గురు కార్మికులు మాత్రమే పని చేస్తున్నారని, అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ నిధులు అనే పేరుతో కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదని, ప్రజలకు అందుబాటులో లేకుండా గ్రామ కార్యదర్శి ఎక్కడున్నాడో అంటూ ప్రజలు వెతుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందని, దానితో పాటుగా ప్రతి సంతకానికి ఒక రేటుగా నిర్ణయించి గ్రామపంచాయతీ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీరిపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కన్నాయిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో వివరణ కన్నాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ కార్యదర్శి పై వస్తున్న పలు ఆరోపణల గురించి ఎంపీడీవో అప్పారావును వివరణ కోరగా గ్రామపంచాయతీలో స్వయంగా వెళ్లి విచారణ చేస్తామని, విచారణలో ఆరోపణలు వాస్తవాలని రుజువైతే ఖచ్చితంగా చర్యలు సుకుంటామని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు వహిస్తామని తెలిపారు.

# సెప్టెంబర్ 6న గూడెంలో గణేష్ నిమజ్జనం ఉత్సవం

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్




కొత్తగూడెం( లోకల్ గైడ్ ప్రతిది): ప్రతి ఏడాది నిర్వహించే వినాయక ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభమై వచ్చేనెల 6వ తేదీన నిమజ్జన ఉత్సవంతో ముగుస్తాయని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తెలిపారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం సమీపంలో ఉన్న వివేకానంద హై స్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని, 50 ఏళ్లుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ఈ ఏడాది కూడా ఆ స్థాయిలోనే నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని వివరించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం హర్షించదగిన పరిణామంగా అభివర్ణించారు. అదేవిధంగా పోలీస్ శాఖ కూడా మానవతాదృక్పథంతో వ్యవహరించి మైక్ పెర్మిషన్ కు సంబంధించిన రూ 1500 అనుమతులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, విచ్చలవిడిగా కనెక్షన్లు ఇవ్వకుండా మండపాల నిర్వహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు, స్థానికులకు, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండపాలు నిర్మించుకోవాలని, విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనం రోజున విగ్రహాలతో క్రమశిక్షణగా ప్రకాశం స్టేడియం కు సాయంత్రం 4 గం.లకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రగా సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకోవాలని చెప్పారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత భక్తి భావంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. గణేష్ మండపాలకు బ్యానర్లు, జెండాలు, పూజా ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, పలివేల సాంబశివరావు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు మెరుగు చింటేశ్వరరావు, కోశాధికారి వందనపు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ, కొల్లు పద్మ, సాగర్, సందీప్, పులిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కూచిపూడి నాట్య చిన్నారులకు సన్మానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ పశ్చిమ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డీ సతీమణి నాయిని నీలిమ రెడ్డీ ముఖ్య అతిథిగా విచ్చేసి కాజీపేట లోని సదా శ్రీ కూచిపూడి కాలక్షేత్రం చిన్నారులకు గురువు దువ్వ రేవతి రాజులు ఆధ్వర్యంలో (హనుమకొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు) వారి శిష్య బృందానికి



తిరుపతి లో వారు చేసిన నాట్య ప్రదర్శనకు అభినందనలు తెలుపుతూ చిన్నారులు చదువు తో పాటు అన్ని రంగాలలో రాణించాలని, చిన్నారులను కూచిపూడి వంటి కళా రంగాలలో కూడా పిల్లలని ప్రోత్సహిస్తున్న తల్లి తండ్రులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమం లో చిన్నారుల తల్లిదండ్రులు కాజీపేట్ 47 వ డివిజన్ అధ్యక్షులు షేక్ అసగారు, దువ్వ వీర వెంకట రాజులు, ఇప్ప శ్రీకాంత్, మాసన మధు, ఎంచి. రాజు, సమత, ఎం.ఏ.షకీర్, బబ్లు, ఇమ్మటి రవి, మల్లికార్జున్, సిరిపాక కుమార్, రాజకుమార్, రాము, బిదరి రాజేందర్, చైతన్య, సుజిత తదితరులు పాల్గొన్నారు.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ శివప్రసాద్



కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ 3వ టౌన్ సిఐ కె. శివప్రసాద్ అన్నారు.పట్టణంలో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ జిమ్ ప్రారంభించి 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ శివప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామో దాని ఫలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యం కోసం 365 రోజులు నిరంతరం సాధన చేయాలని, సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు.గతంలో పోల్చుకుంటే క్రీడాకారులకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని తద్వారా క్రీడాకారులు ఎక్కువ సాధన చేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు వచ్చేలా కృషి చేయాలన్నారు.షమీఉద్దీన్ కోచ్ ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతీ,యువకులను రాష్ట్ర,జాతీయ బాడీ బిల్డింగ్,పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జేవీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, వై.శివసుబ్రమణ్యం,న్యాయవాది గోపికృష్ణ,మాలోత్ రాజా,ధారా నగేష్,ఎలక్ట్రికల్ ఏడీ రవి,ధర్మేందర్,లారెన్స్ తదితరులు పాల్గొన్నారు

# విశ్వ బంధుత్వ దినోత్సవం - రక్త దాన శిబిరం



కామారెడ్డి ,లోకల్ గైడ్ : బ్రహ్మ కుమారీస్ పూర్వ ప్రశాసకురాలు ప్రకాశ్ మణి దాది 18 వ స్మృతి దినం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆగష్టు 22- 25 వరకు నిర్వహించే మెగా రక్త దాన శిబిరాలలో భాగంగా కామారెడ్డి జిల్లాలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు . ముందుగా దాది ప్రకాశ్ మణి కి శ్రద్ధాంజలి ఘటించారు. ఇందులో ప్రొఫెసర్ డా.ఫరీద బేగం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గడ్డం ఇందు ప్రియ, రెడ్ క్రాస్ ఛైర్మన్ రాజన్న ముఖ్య అతిథులు గా శిబిరం ప్రారంభం చేశారు. సుమారు 35 యూనిట్ల రక్తం సేకరించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సేవకేంద్ర నిర్వాహకులు బ్రహ్మ కుమారి జయ దీదీ, క్యాంపెయిన్ కోఆర్డినేటర్ బ్రహ్మ కుమార్ అనిల్ కుమార్, బ్రహ్మ కుమారీలు గంగా, కవిత, చంద్ర కళ మరియు స్థానిక బ్రహ్మ కుమార్, కుమారీలు పాల్గొన్నారు.




# నల్గొండలో వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ సంవత్సరం పర్యావరణ హితమైన మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ.

నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ). వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ యేలిశాల రవి ప్రసాద్ విజనరీ నాయకత్వంలో, ఫౌండేషన్ తన 8వ సంవత్సరం పర్యావరణ హిత గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ సంవత్సరం ఫౌండేషన్ 10,000 మట్టి గణేశ్ విగ్రహాలను నల్గొండలో పంపిణీ చేయనుంది. గణేశ్ చతుర్థి వేడుకలలో పర్యావరణానికి హాని కలిగించని విధానాలను అనుసరించాలని కుటుంబాలు, సమాజాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యం.ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ హరిత కార్యక్రమం, నేడు ఒక వార్షిక సంప్రదాయంగా మారి, పర్యావరణ





పరిరక్షణ మరియు సాంస్కృతిక బాధ్యత పట్ల ఫౌండేషన్ యొక్క కట్టుబాటును ప్రతిబింబిస్తోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే నీటి కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజలు పర్యావరణ హిత పద్ధతులను అవలంబించేలా ప్రేరేపించడమే వై ఆర్ పి ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా యేలిశాల రవి ప్రసాద్ మాట్లాడుతూ "పండుగలు కేవలం భక్తి కోసం మాత్రమే కాదు, బాధ్యత కోసం కూడా. ఈ పర్యావరణ హిత విగ్రహాల ద్వారా మన సంప్రదాయాలకే కాక ప్రకృతికి గౌరవం ఇచ్చే సంస్కృతిని పెంపొందిస్తున్నాము" అన్నారు.విగ్రహాలతో పరిమితం కాని వై ఆర్ పి ఫౌండేషన్ సేవలుగణేశ్ విగ్రహాల పంపిణీ మాత్రమే కాదు, వై ఆర్ పి ఫౌండేషన్ అనేక రంగాలలో సమాజానికి సేవ చేస్తోంది.విద్య: ఈ సంవత్సరం మాత్రమే ?50 లక్షలకుపైగా స్కాలర్‌షిప్‌లు , ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, స్కూల్ స్థాయి విద్యార్థులకు అందించబడింది. ఇప్పటి వరకు 3000 మంది విద్యార్థులకు సహాయం లభించగా, వారిలో చాలామంది వైద్యులు, ఇంజినీర్లు, పోలీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఎదిగారు.సాంస్కృతిక వారసత్వం: అయోధ్య రామ మందిర నిర్మాణానికి సహాయం, పుష్పగిరి పునరుద్ధరణ, కర్మాంగట్ హనుమాన్ ఆలయానికి మద్దతు వంటి పుణ్యకార్యాలు చేపట్టారు.క్రీడలు: గ్రామీణ కబడ్డీ, ఫుట్‌బాల్, క్రికెట్ పోటీలకు స్పాన్సర్ చేసి, యువ ప్రతిభను వెలికితీసి, వారికి అవకాశాలు కల్పించారు.సమాజ సంక్షేమం: అనాథాశ్రమాలకు సహాయం, వైద్య సహాయం, సీజనల్ రిలీఫ్ కార్యక్రమాలు, యువతలో ఆరోగ్యం ఫిట్నెస్ పై అవగాహన పెంపొందించడం.యేలిశాల రవి ప్రసాద్ గురించి యేలిశాల రవి ప్రసాద్ వైష్ణోయి గ్రూప్ మరియు వై .ఆర్. పి., ఫౌండేషన్ వ్యవస్థాపకులు. నల్గొండలో సాధారణ కుటుంబంలో పుట్టి, కృషి , పట్టుదలతో రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, ఫైనాన్స్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలలో గొప్ప మార్పులు తీసుకొచ్చిన వ్యాపారవేత్త %ఒ% దాతగా నిలిచారు. వ్యాపార విజయాలతో పాటు, వై ఆర్ పి ఫౌండేషన్ ద్వారా ఆయన సమాజంలోని వేలాది మందికి సహాయం చేసి, పరిశ్రమలోనే కాదు, సమాజంలోనూ గౌరవనీయ వ్యక్తిగా నిలిచారు.సేవ అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్న వై ఆర్ పి., ఫౌండేషన్, విద్య, సంస్కృతి, పర్యావరణం, సమాజ సంక్షేమం అన్నీ కలిసిన భవిష్యత్తును నిర్మించేందుకు కట్టుబడి ఉంది. ఈ పర్యావరణ హిత గణేశ్ కార్యక్రమం కూడా ఆ మిషన్‌లో భాగమే.నల్గొండ లో క్లాక్ టవర్ సెంటర్, శివాజీ నగర్ సెంటర్ మరియు వై. ఆర్. పి., ఆఫీసు హైదరాబాద్ రోడ్ లో మూడు చోట్ల మట్టి గణపతులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పారేపల్లి భరత్, యామా కవితదయాకర్, వీరెల్లి చంద్ర శేఖర్, బండారు ప్రసాద్, వేనేపల్లి లక్ష్మణ్ రావు, వై .ఆర్ .పి., వాలంటీర్లు శ్రీనివాస్, సురేష్, సంతోష్,వెంకట్, విజయ్, రవి, సైదులు, సురేష్, శ్రీకాంత్, వెంకట్, రేణుక, రజిత, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం : లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా సమగ్రంగా పర్యాలని, మన పరిధిలో చెయ్యాల్సిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, జెట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ కలెక్టర్ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ల గ్రామం నుంచి బోడ్గా తండా గ్రామానికి వెళ్లే దొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, దొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని రూ 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం రూ 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలన్నారు. ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి ఉమరవేదులు కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీ ఆర్ వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు కలెక్టర్. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డీ ఆర్ వో ఏ పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరుస వివాదాల్లో ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం



ఖమ్మం జిల్లా : ఖమ్మం : లోకల్ గైడ్ :ఇటీవల పాలస్తీనా గాజాపై ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా ఖమ్మం పట్టణంలో ర్యాలీ తీయడంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి స్వయంగా విచారణకు ఆదేశించారు. అంతే కాకుండా హార్వెస్ట్ స్కూలుతో పాటు ఈ ర్యాలీలో పాల్గొన్న దాదాపు ఇరవై ఐదు స్కూళ్లకు కేంద్ర మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసిన విషయంలో విచారణ కొనసాగుతోంది. తాజాగా స్థానిక ఎస్బిఐ టీ కాలేజ్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న హాస్టల్ భవనానికి నిబంధనలకు వ్యతిరేకంగా షెట్ బ్యాక్ కోసం వదిలిన స్థలంలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కోసం కాంక్రీట్ గద్దెలు నిర్మించడం తీవ్ర వివాదానికి దారి తీస్తుంది.కార్పొరేషన్ నిబంధన ప్రకారం ఏ అపార్ట్మెంట్లు నిర్మించినా సొంత స్థలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పెట్టుకోవాలనే నిబంధన అమలులో ఉన్నది, కానీ నిబంధనలు తుంగలో తొక్కి రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ట్రాన్స్ఫార్మర్ గద్దెలను నిర్మిస్తుండటంతో స్థానికుల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. నిత్యం రద్దీగా ఉండే రోడ్లలో మున్సిపల్ కార్పోరేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యుత్ శాఖ ఏ విధంగా గద్దెల నిర్మాణానికి అనుమతిస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖలో పై అధికారుల పర్యవేక్షణ లోపం వలన క్రింది స్థాయి అధికారులు ఇలాంటి అడ్డగోలు అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# మృతుని కుటుంబాన్ని ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మిడ్జిల్ ఆగస్టు 25(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన రమేష్ చారి 40 సంవత్సరాలు అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మృతుని కుటుంబాన్ని సంతాపం తెలియజేశారు. సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదులు, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ అయ్యన్న గౌడ్, టైలర్ బంగారి, గోపాల్ యాదవ్, శ్రీకాంత్, కృష్ణ, మల్లేష్, రాజు, గంగూలీ, వెంకటస్వామి, దశరథ చారి, వెంకటయ్య తోపాటు గ్రామ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ విజన్ సెంటర్ సహకారంతో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 152మంది విద్యార్థులకు కంటి వైద్య నిపుణులు కొంకటి అంజయ్య కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు లయన్ అరుణ సుందరి,జాయింట్ సెక్రటరీ లయన్ కస్తూరి నర్సయ్య,లయన్ సూరం లక్ష్మినారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి,ఉపాధ్యాయులు మమత,సౌజన్య,లావణ్య,భావన,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



లోకల్ గైడ్ ఆగస్టు 25 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్ :సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14 ,17 క్రీడల సెలక్షన్లో భాగంగా తేదీ ఆగస్టు 25 ,స్థానిక శాస్త్ర స్కూల్ విద్యార్థులు అండర్ 14, 17, కబడ్డీ ,వాలీబాల్ ,కోకో క్రీడల్లో సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్ర స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల ఛైర్మన్ మైసం చంద్రశేఖర్ , అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తోగరు నాగరాజు , సురేందర్ , పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మెటీరియల్ విషయాలలో ఇబ్బందులు కలగకుండా నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పిడి చౌరవ తీసుకోవాలి .

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ) ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మెటీరియల్ విషయాలలో ఇబ్బందులు కలుగకుండా నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పిడీ చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక ట్రాక్టర్స్ ను పంచాయతీ రాజ్ శాఖ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కు 1000 మెట్రిక్ టన్నుల ఇసుకను ఇచ్చేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ తీర్మానించింది. అలాగే మూసీ పూర్తిస్థాయిలో ప్రవహిస్తున్నందున పలివాగుల ప్రాంతంలో అందుబాటులో నదీ తీర ప్రాంతం నుండి ఇసుకను తరలించేందుకు కమిటీ తీర్మానించింది.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, డీపీఓ వెంకయ్య, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, గ్రౌండ్ వాటర్ డి డి రమాదేవి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఇంజనీర్ శాంతకుమారి, టీజీఎండీసీ పిఓ మధు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499